ANDHRA JYOTI, VIJAYAWADA Regd No HVJ 37

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపారాధనం
వారం వారం తప్పక చదవండి.

వెల: 60 పైసలు

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones · 74212, 74343

సంపుటి 16
సంచిక 81

విజయవాడ, సెప్టెంబరు 21, 1975 ఆదివారం

8 పేజీలు
25 పైసలు

121880

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
పాలామిశ్రీ, సపెదామిశ్రీ, రజతము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలనుపోగొట్టి పుష్టి, ఎటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమయినది.
220 గ్రా॥ డబ్బా రు.6–75. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్‌కో. పెరిదేవి, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు, వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును

గత మంగళవారంనాడు విపరీతమైన వర్షాలు కారణంగా హైదరాబాద్‌లోని ఉస్మాన్‌గంజ్‌లో బియ్యం టోకు దుకాణాలలోకి నీరు ప్రవేశించింది.

నిధులు వున్నా మరమ్మతులు జరగని ఉస్మాన్‌గంజ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 20— హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆహార ధాన్యాల వర్తకకేంద్రం ఉస్మాన్‌గంజ్‌లో ఈనెల 16 వ తేదీ రాత్రి కురిసిన వర్షపు నీరు దుకాణాలలోకి ప్రవేశించి దాదాపు 10 లక్షల రూపాయల విలువగల ఆహార ధాన్యాలు. బెల్లం, చింతపండు, ఉప్పు నీటిపాలై నట్లు టోకువ్యాపారుల సంఘం ప్రతినిధి ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలియజేశారు.

నష్టపోయిన ఆహార ధాన్యాలలో కొంత భాగం ఇన్సూర్ చేసినవి, మరికొంత భాగం టోకు వర్తకులకు విక్రయం చేయడానికి ఆప్రాములు తీసుకు వచ్చిందని తెలుస్తున్నది. అందువల్ల వారు చెప్పినంత నష్టం టోకు వర్తకులకువుండకపోవచ్చు. దాదాపు మూడు ఎకరాల విస్తీర్ణంలో వున్న ఉస్మాన్‌గంజ్ మధ్యభాగంలో భూగర్భంనుంచి ప్రవేశించే అప్జల్‌సాగర్ కాలువ నీరువల్ల ఈ నష్టం సంభవించినట్లు అయన తెలియజేశారు.

1970 లో జరిగిన ప్రమాదానికి ప్రధాన కారణమైన అప్జల్‌సాగర్ కాలువను బాగు చేయడానికి 1972 లో పని ప్రారంభించినా ఇంతవరకు పూర్తి కాలేదని. కాలువలో చెత్తా చెదారం క్రిక్కిరిసి పోవడంవల్ల నీరు స్వేచ్ఛగా ప్రవహించక, పైకి ఎగదన్ని, దుకాణాలలోనికి వచ్చినట్లు తెలియజేశారు.

1910లో ఉస్మాన్ నవాబు పేరిట ఈ గంజ్ (వర్తక కేంద్రం) వెలిసింది. అప్పుడు హైదరాబాద్ నగర జనాభా మూడు లక్షలు. ప్రస్తుతం నగర జనాభా 20 లక్షలకు పెరిగినా - అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రధాన వర్తక కేంద్రంగా వుంటూ వస్తున్నది.

ప్రస్తుతం ఈ గంజ్‌లో 120 మంది టోకు వ్యాపారులు క్రయవిక్రయాలు సాగిస్తున్నారు.

ఏళ్ళతరబడి మరమ్మతు ఎరుగని మార్కెట్

శ్రీరామ్ భగవాన్‌దాస్ అను వర్తకుడు పుత్రుడు జన్మించాడనే సంతోషంతో 1949 లో అధిక మొత్తంలో విరాళం యిచ్చి ఉస్మాన్‌గంజ్ ఆవరణను సిమెంట్ చేయడానికి దోహదం చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు దానిని బాగు చేయడం జరగలేదు.

నిరంతరం వచ్చే ఆర్థికలోటువల్ల, రెండెత్తు బళ్ళవల్ల సిమెంట్ ఎగిరిపోయి గతుకులు పడివుంది. అందులో నీరు నిలుస్తుంది. అక్కడ ఆరోగ్యకర వాతావరణం ఎప్పుడూ కనిపించదు.

గంజ్‌ను బాగుచేయడంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, నగర పురపాలక సంఘం సవతి కొడుకును చూసినట్లే చూస్తాయి.

మార్కెట్ కమిటీకి నిధులు బాగా వున్నాయి కాబట్టి వారే బాగుచేయాలని పురపాలక సంఘం వాదం. గంజ్‌పై యాజమాన్యం, హక్కు, చూకు లేదు కాబట్టి మాకా బాధ్యత లేదని మార్కెట్ కమిటీ వాదం. ఈ రెండింటి మధ్య గంజ్ నిర్వహణ రోజు రోజుకు అధ్వాన్నమౌతున్నది.

గంజ్‌లో జరిగే క్రయ విక్రయాలలో, ప్రతి వంద రూపాయలకు 50 పైసలు మార్కెట్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీనివల్ల మార్కెట్ కమిటీకి 50 లక్షల రూపాయలు వసూలు అయ్యాయి. గంజ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని గంజ్ అభివృద్ధికి వినియోగించకూడదా? అని వర్తకుల సంఘ ప్రతినిధి ప్రశ్నిస్తున్నారు.

హైదరాబాద్ ఉస్మాన్‌గంజ్ టోకు వర్తక దుకాణాలలోకి గత మంగళవారంనాడు విపరీతమైన వర్షాలు కురిసిన కారణంగా నీరు ప్రవేశించినప్పటి దృశ్యం

'కేంద్రాన్ని తప్పు పట్టే అలవాటును విడనాడాలి'

ప్రజాసమస్యల పరిష్కారానికి సమైక్య కృషి అవసరమని రాష్ట్రాలకు ప్రధాని సూచన

అహమ్మదాబాద్, సెప్టెంబరు 20 — కేంద్రాన్ని తప్పుపట్టే అలవాటును రాష్ట్రప్రభుత్వాలు విడనాడాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి దేశమంతా సమైక్యంకావాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

గుజరాత్‌లో అతివృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాలను విమానంలో పయనిస్తూ సందర్శించి ఇక్కడికి వచ్చిన సందర్భంలో విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధాని పైవిధంగా అన్నారు.

కేంద్రం తప్పులెంతడాన్ని రాష్ట్రాలు కొనసాగించే పక్షంలో ప్రజల ఇబ్బందులను తొలగించే కృషి సాధ్యపడదని ఆమె అన్నారు.

ప్రకృతి వైపరీత్యాలవల్ల ఇక్కట్లకు గురి అయిన ప్రజలకు సహాయం చేయడం తక్షణ కర్తవ్యమని ఆమె అన్నారు.

రాష్ట్రాలకు వాటి అవసరాలనుబట్టి కేంద్రప్రభుత్వం సహాయం చేస్తూనే వున్నదని. అయితే తమ అవసరాలను తీర్చుకోవడానికి తగిన చర్యలు గైకొనవలసింది రాష్ట్రాలేనని, నిర్ణీత కాలపరిమితి నిర్ణయించుకొని కార్యక్రమాలను అమలు జరపాలని ఆమె అన్నారు.

గుజరాత్‌కు కేంద్ర సహాయం విషయంలో అరవైనాన్స్ కమిషన్ సిఫార్సులను కేంద్రం తిరిగి పరిశీలిస్తుందా అని ప్రశ్నించగా, ఆ విషయం చూడవలసింది ప్రణాళికా సంఘం. ఆర్థిక మంత్రిత్వ శాఖ అని ప్రధాని అన్నారు. ఆ పరిశీలన జరుగుతున్నదని భావిస్తున్నట్టు ఆమె అన్నారు. అయితే ఆ విషయంలో నిశ్చితంగా ఏమీ ఇప్పుడే చెప్పజాలనని ఆమె అన్నారు.

కేంద్ర సహాయాన్ని కేటాయించటంలో ఏ రాష్ట్రం పట్ల పక్షపాత వైఖరితో వ్యవహరించడంలేదని ఆమె అన్నారు. అన్ని రాష్ట్రాలను సమానంగానే చూస్తున్నామని ఆమె అన్నారు. "క్లిష్టసమస్యలు" వున్న సందర్భాలలో జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని ఆమె వివరించారు.

లోకం తీరు

"ఫోను పెట్టేయండి, మీరు అసలు మంత్రిగారో కాదో నేను ఫోనుచేసి తెలుసుకుంటాను!"

రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, సెప్టెంబరు 20— ధాన్యం సేకరణధర సమస్యపై కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో చర్చలు జరిపేందుకై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ నుంచి ఢిల్లీకి వెళ్ళారు.

వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ నిర్ణయించిన దానికన్నా ధాన్యానికి హెచ్చు ధరను రాష్ట్రం అభ్యర్థిస్తున్నది.

గుంటూరు జిల్లా మంగళగిరి వద్ద రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా కార్పొరేషన్, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ నెలకొల్ప సంకల్పించిన ట్యూబ్‌షీట్ల ఫ్యాక్టరీకి అనుమతి గురించి కేంద్ర అధికారులతోకూడా ఆయన చర్చలు జరుపుతారు.

రోడ్డు, రవాణా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పి. నరసింగరావు కూడా ఢిల్లీకి వెళ్ళారు.

ఠాకూర్ హరిప్రసాద్ కేసులపై రేపే విచారణ

సంక్షేమ నిధి మాజీ గౌరవ కార్యదర్శి పిటిషన్ త్రోసివేస్తూ చీఫ్ మేజిస్ట్రేట్ నిర్ణయం

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 20—ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి మాజీ గౌరవ కార్యదర్శి ఠాకూర్ హరిప్రసాద్‌పైన గల నిధుల దుర్వినియోగం, మోసం ఆరోపణలపై వచ్చిన కేసులపై సెప్టెంబరు 22 వ తేదీన విచారణజరుగగలదని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ బి. రామ్‌నారాయణరెడ్డి ఉత్తర్వు చేశారు.

మెట్రోపాలిటన్ అరవ చీఫ్ మేజిస్ట్రేటు కోర్టు నుంచి కేసును చీఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు బదిలీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిందితుడు పెట్టుకొన్నదరఖాస్తును త్రోసివేస్తూ ఆనంతరం కేసు విచారణకు తేదీని నిర్ణయించారు.

అరవ మేజిస్ట్రేట్ కోర్టునుంచి కేసును తన కోర్టుకు బదిలీ చేయించుకొనడానికి చీఫ్ మేజిస్ట్రేటుకుగల అధికారాన్ని, అర్హతను నిందితుడు సవాలు చేశాడు.

కొలది సంవత్సరాల క్రితం ఉభయ శాసనసభలలో దుమారాన్ని రేపిన ఈ కేసులవెనుక సుదీర్ఘమైన చరిత్రవున్నది.

(మిగతా 4 వ పేజీలో)

రాష్ట్రంలో ఆర్థిక కార్యక్రమం అమలుకు అదనంగా 25 కోట్లు

—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేకప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 — ప్రధాని సూచన ఆర్థిక పథకం సమర్థంగా అమలుపరచేందుకు ప్రభుత్వం అదనంగా 25 కోట్ల రూపాయలు ఖర్చుచేయగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ వెల్లడించారు.

ఈ ఉదయం ముఖ్యమంత్రి ప్రధానిని, ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ హస్కర్‌లను కలుసుకున్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం, శ్రీ సుబ్రహ్మణ్యంలతో మాట్లాడినప్పుడు నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికి అదనపు ప్రత్యేక నిధులు కావాలని శ్రీ వెంగళరావు కోరారు.

ఈ ప్రాజెక్టులకోసం త్వరలో ప్రత్యేక నిధులు కేంద్రం ఇవ్వగలదని ముఖ్యమంత్రికి వారు హామీ ఇచ్చారు.

ఈ సాయంత్రం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ధనాభావంవల్ల శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల పని చాలా మెల్లగా జరుగుతున్నదన్నారు. దానికి 25 కోట్లు ఖర్చు పెట్టినట్లయితే త్వరగా పని అవగలదని ప్రస్తుతం 12 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు.

శ్రీశైలం వద్ద కర్నూలు, మహబూబ్‌నగర్ ప్రాంతాలను కలిపే లోఎత్తు ఈ సంవత్సరం నిర్మాణం మొదలు పెడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి రెండుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

నవంబర్ 19 నాటికి ప్రతిజిల్లాలో పదేసి బాలవాడీల ఏర్పాటు: ఏలూరు సభలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 20— ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రతి జిల్లాలో పది బాలవాడీ పాఠశాలలు నవంబరు 19 వ తేదీనుంచి ప్రధాని ఇందిర జన్మదినోత్సవం సందర్భంగా ప్రారంభం కాగలవని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు నేటి ఉదయం ఇక్కడ ప్రకటించారు.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన కోస్తా జిల్లాల పంచాయతీరాజ్ ప్రాంతీయ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఆయన ఈ విషయం తెలిపారు.

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంగా గ్రామీణ ప్రాంతాలు బహుముఖాభివృద్ధి చెందడానికి కూడా అనేక కార్యక్రమాలు అమలు జరుగుతాయని ఆయన తెలియజేశారు.

పంచాయతీరాజ్‌లో ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాలను దిక్కరిస్తే సహించబాలమని శ్రీ లక్ష్మణదాసు హెచ్చరించారు.

పంచాయతీరాజ్ సంస్థలలో ఉపాధ్యాయుల బదిలీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలను తప్పక పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

పంచాయతీరాజ్ పాలన పటిష్టంగా జరగడానికి, వివిధ శాఖలమధ్య సమన్వయానికి ప్రతి జిల్లాకు ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని నియమించనున్నట్టు శ్రీ లుకలాపు వెల్లడించారు.

ప్రస్తుతం ఖాదీబోర్డు అధీనంలోగల పరిశ్రమలలో 50 శాతాన్ని పంచాయతీరాజ్‌కు బదిలీచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలోకలదని ఆయన చెప్పారన్నారు.

పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక సహాయం చేయడానికి పంచాయతీరాజ్ ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పనున్నట్టు ఆయన వెల్లడించారు.

ప్రాథమిక పాఠశాల అధ్యాపకులలో క్రమశిక్షణను గురించి మంత్రి ప్రస్తావిస్తూ సమితుల ఆధ్వర్యంలోవున్న ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్న తీరును కేవలం విద్యాశాఖ అధికారులు మాత్రమేకాక ఇతర అధికారులు కూడా తరచు తనిఖీ చేయాలని మంత్రి కోరారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రధాని 20 సూత్రాల ఆర్థిక పథకానికి అనుగుణంగా పెక్కు చర్యలను గైకొన్నందుకు జిల్లా కలెక్టర్ శ్రీ కుమారస్వామి రెడ్డిని మంత్రి అభినందించారు.



పెద్దకర్మ మా స్వగృహము ప్రకాశం జిల్లాలోని చింతలపాలెమునందు 24–9–75 బుధవారము జరుగును. వారి ఆత్మశాంతి నర్థిస్తూ,

నిర్యాణము

మా తండ్రిగారు శ్రీ నలమోతు చెంచురామానాయుడు గారు (మాజీ ఆంధ్రప్రదేశ్ పురపాలక, అటవీ శాఖామాత్యులు, ప్రకాశం జిల్లా అడ్‌హాక్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, వి. వి. & వి. యమ్. కాలేజి, ఒంగోలు, మేనేజింగు కమిటీ అధ్యక్షులు) తమ 61 వ సంవత్సరమున తేదీ 9-9-75 న నిర్యాణమొందిరి.

కుమారులు : నలమోతు సాయిబాబానాయుడు,
" " హరిబాబు, సుబ్బానాయుడు.
చింతలపాలెం, తల్లి : " పెదసుబ్బమ్మ,
ది. 20–9–75. భార్య : " రంగనాయకమ్మ.



1975 సెప్టెంబర్ 21 ఆదివారం	1975 సెప్టెంబరు 22 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ పాడ్యమి: రా॥ 5-51 ఉ భాద్ర: రా॥ 7-24 వర్జ్యం: లేదు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ విదియ: రా॥ 7-48 రేవతి: రా॥ 9-53 వర్జ్యం: ఉ॥ 8-38 నుంచి 10-24 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

లిస్బన్‌లో కొత్త ప్రభుత్వం

ఒక దశలో పోర్చుగల్‌లో అంతర్యుద్ధం తప్పదేమోనన్న పరిస్థితి ఏర్పడింది. కాని, మొన్న కొత్త మంత్రివర్గం ఏర్పాటు కావడంతో ఆ దేశం ఈ గండం గడిచి గట్టెక్కినట్టే భావించవచ్చు.

ఈ పరిణామం ప్రధానంగా కమ్యూనిస్టులు వెనుకంజ వేయడంవల్లనే సాధ్యమైంది. వారు కనుక పట్టు విడుపులు లేని వైఖరిని అవలంబించి వుంటే, సైన్యంలోను, మొత్తం దేశంలోను చీలికలు మరింత ఉధృతమై అంతర్యుద్ధ ప్రమాదం పొడచూపేది.

మొన్న పోర్చుగల్‌లో అడ్మిరల్ అజెవిడో ప్రధానిగా ఏర్పాటైన మంత్రివర్గం విప్లవం తర్వాత కడచిన పదిహేడు నెలలలో ఆరవది. క్రిందటి అయిదు ప్రభుత్వాలు ఒకదాని తర్వాత ఒకటిగా పడిపోవడానికి ముఖ్య కారణం కమ్యూనిస్టులు తమకు దేశంలోగల ప్రజాదరాన్ని, ప్రజాబలాన్ని మించి అధికారం చెలాయింప జూడడమే.

కమ్యూనిసు అనుకూలుడుగా పేరుపొందిన జనరల్ గొన్‌సాల్వెజ్ మంత్రివర్గం నుంచి మొదట సోషలిస్టులు వైదొలగారు. వారి తర్వాత పాప్యులర్ డెమొక్రాట్లు తప్పుకున్నారు. ఆ తర్వాత, అసలు గొన్‌సాల్వెజ్‌నే అధికారంనుంచి తొలగించాలంటూ విదేశాంగ మంత్రి మేజర్ అంటూనెజ్ నిష్క్రమించాడు. గొన్‌సాల్వెజ్‌ను కమ్యూనిస్టు పార్టీ, సాయుధ దళాలలో ఒక చిన్నవర్గం తప్ప ఎవరూ బలపరచలేదు. దీనితో ఆయనను ప్రధాని పదవి నుంచేకాక, ఆ తర్వాత ఆయనకు అప్పగించిన ప్రధాన సేనాధిపతి పదవినుంచి కూడా తప్పించవలసివచ్చింది. కొత్త ప్రధానిగా అడ్మిరల్ అజెవిడోను ప్రెసిడెంట్ గోమెజ్ నియమించవలసి వచ్చింది.

ఆ తర్వాత కూడా, అజెవిడో ఏర్పాటు చేయదలచిన కొత్త మంత్రివర్గంలో తమకు పాప్యులర్ డెమొక్రాట్లతో సమంగా స్థానాలు కావాలని కమ్యూనిసులు పేచీ పెట్టారు. చివరికి వారు ఈ కోర్కెను వదలుకొనడంతో ప్రతీష్టంభన తొలగిపోయింది.

కొత్త మంత్రివర్గంలో సోషలిస్టులకు నాలుగు, డెమొక్రాట్లకు రెండు, కమ్యూనిస్టులకు ఒకటి చొప్పున స్థానాలు లభించాయి. కమ్యూనిస్టులకు లభించింది కూడా అంత ముఖ్యమైన మంత్రిత్వ శాఖ కాదు. ఇక మిగిలిన స్థానాలలో కూడా పలువురు కమ్యూనిస్టు వ్యతిరేకులైన మిలిటరీ అధికారులే. మేజర్ అంటూనెజ్ తిరిగి విదేశాంగ మంత్రిగా నియుక్తుడయ్యాడు.

ఇంతటితో పోర్చుగల్ రాజకీయసంక్షోభం తొలగిపోగలదనే ఆశించవచ్చు. ఈ సంక్షోభం కారణంగానే అస్తవ్యస్తమైపోయిన పోర్చుగీసు ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం సాధ్యపడలేదు. ఇంతేకాక, త్వరలో స్వాతంత్ర్య ప్రదానం జరగవలసి వున్న అంగోలా సంక్షోభాన్ని, టిమోర్ దీవిలో అంతర్యుద్ధాన్ని సమర్థంగా ఎదుర్కొనడం పోర్చుగల్‌కు సాధ్యం కాలేదు. ఇక, ఇప్పుడు ఈ సమస్యలపై కొత్త ప్రభుత్వం తన దృష్టిని కేంద్రీకరించగలదని ఆశించవచ్చు.

మంత్రులు, దండలు

మంత్రుల రాక సందర్భంలో ఏర్పాటయ్యే సభల అట్టహాసాన్ని, ఆర్భాటాన్ని చూస్తే నిజంగా ఆశ్చర్యం కలుగుతుంది.

అధికారులైతే సభల ఏర్పాటు ఒక మోస్తరుగా జరుగుతుంది. మంత్రి అయితే మరింత దర్జాగా జరుగుతుంది. ముఖ్యమంత్రి అయితే మహా వైభవంగా జరుగుతుంది. ఇక సాక్షాత్తు ప్రధానమంత్రి వస్తే ఎన్ని లక్షలు ఖర్చు అవుతాయో చెప్పలేము.

నిజంగా ఇంత అట్టహాసం అవసరమా, ఆర్భాటం అవసరమా? ఒక పట్టణంలో ఎన్ని సభలు ఏర్పాటైతే అన్నింటికి ఒక పెద్ద పెళ్ళికి చేసినంత హంగామా చెయ్యాలా? ఈ రోజులలో పెళ్ళిళ్ళనే నిరాడంబరంగా చేయాలంటున్నారుకదా? సాధారణ సభలకు, సమావేశాలకు ఇంత ఆడంబరం తగునా?

మంత్రిని పూలదండలతో ముంచెత్తితే తప్ప ఆయనను గౌరవించినట్టు కాదా? వైభవంగా సభ ఏర్పాటుచేస్తే తప్ప ఆయన చెప్పవలసిన నాలుగు ముక్కలు చెప్పలేరా? ఇంతకీ, మంత్రులకు కావలసినవి ప్రజల అండదండలా, పూలదండలా?

పైగా, ఈ రోజులలో కొందరు మంత్రులు రాజధానిలో స్వీయ కార్యాలయాలలో కంటె జిల్లాల పర్యటనలలో ఎక్కువకాలం గడుపుతున్నట్టు తోస్తుంది. వారు లేనిదే ఏ ప్రారంభోత్సవం జరగదు, ఏ శంకుస్థాపన జరగదు. అయినప్పుడు, వారు ఏ వూరు వెళ్ళినా, లాంఛనంగా జరిగే కార్యక్రమాలకు అనవసరంగా వ్యయం చేయడం ఎంతవరకు సమర్థనీయం?

ఖర్చు సంగతి అటుంచి, మంత్రు లంటే కొండమీది నుంచి దిగివచ్చినవారుగా భావించే మనస్తత్వమే బాధ కలిగించే విషయం. ఇట్టి బాధ కలిగే కావచ్చు, మొన్న రాజమండ్రిలో మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పూలదండలను, ఇతర ఆర్భాటాలను విరమించకపోతే, తాను సభలలో పాల్గొనబోనని ప్రకటించారట. దీని తర్వాతనైనా, ఈ ఆచారానికి ప్రజలు స్వస్తి పలికితే బాగుండును!

ఉభయ వియత్నామ్‌ల సభ్యత్వ దరఖాస్తుల పునఃపరిశీలన

భద్రతామండలికి జనరల్ అసెంబ్లీ సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 20— ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వానికై ఉత్తర, దక్షిణ వియత్నామ్‌ల దరఖాస్తులను "తక్షణమే అనుకూల వైఖరితో" పునఃపరిశీలించవలసిందని భద్రతామండలిని కోరుతూ అత్యధిక మెజారిటీతో జనరల్ అసెంబ్లీ నిన్న తీర్మానించింది.

ఇదే సమస్యపై భద్రతా మండలిలో లోగడ వీటో ప్రయోగించిన అమెరికా వైఖరిని తృణీకరించే ఈ తీర్మానాన్ని ఇండియా, శ్రీలంక, బంగ్లాదేశ్‌తోసహా అలీన దేశాలు, సోషలిస్టు దేశాలు మొత్తం 61 ప్రతిపాదించాయి. తీర్మానానికి అనుకూలంగా 123 దేశాలు ఓటు చేయగా, అమెరికాతో సహా తొమ్మిది దేశాలు తాటస్థ్యం వహించాయి.

ఐక్యరాజ్యసమితి ప్రణాళికను అంగీకరించే శాంతికాముక దేశాలన్నిటికి సభ్యత్వానికి అర్హత ఉన్నదనే విషయాన్ని గుర్తుచేస్తూ సమితి ప్రణాళికలో నిర్దేశించిన నిబంధనలు మినహా మరే ఇతర కారణంవల్ల భద్రతామండలి సభ్యదేశాలు సభ్యత్వ అభ్యర్థనను మంత్రి త్రోసిపుచ్చరాదన్న అంతర్జాతీయకోర్టు అభిప్రాయాన్ని తీర్మానం ఉదహరించింది.

తీర్మానాన్ని ఆమోదించిన అంతిమ్రాన ఉభయ వియత్నామ్ దేశాలకు సమితిలో సభ్యత్వం లభిస్తుందని హామీ లేదు. కొరియా సభ్యత్వ దరఖాస్తును అనుకూల వైఖరితో పరిశీలించేవరకు, వియత్నామ్‌ల సభ్యత్వ దరఖాస్తులను చర్చకు వచ్చినప్పుడల్లా వీటో ప్రయోగిస్తామని అమెరికా స్పష్టం చేసింది. అయినా ప్రపంచాభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి ఈ సమస్యపై అమెరికా ఏకాకి అయినదనే విషయం బాటమ్‌కి తీర్మానాన్ని ప్రతిపాదించడం జరిగింది.

ఉత్తర, దక్షిణ వియత్నామ్ దేశాల పరిశీలనలు జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడానికి అనుమతించే మరో తీర్మానాన్ని అమెరికా వ్యతిరేకించినా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించే స్థలంలో భూగర్భ సర్వే

హైదరాబాద్, సెప్టెంబరు 20— విశాఖపట్నం వద్ద ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయ తలపెట్టిన స్థలంలో భూగర్భ, నేల స్వభావంపై సర్వేలు కొనసాగుతున్నట్టు నేడిక్కడ అధికార వర్గాల ద్వారా తెలిసింది.

భూగర్భ సర్వేను జాతీయ భూగర్భ సర్వే సంస్థ కొద్ది నెలల క్రితం ప్రారంభించింది. నేల గట్టితనానికి సంబంధించిన సమాచారం అందవచ్చునని భావిస్తున్నారు. తగిన పునాదులు వేయడానికి వీలయినంత ప్రాజెక్టు నివేదిక తయారు చేయడానికి ఇందువల్ల వీలుకలుగుతుంది.

వివరమైన ప్రాజెక్టు నివేదికను దస్తూర్ కంపెనీ తయారు చేస్తున్నది. సుమారు ఇరవై నెలల కాలంలో ఆ నివేదిక తయారు కావచ్చునని కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు. సకాలంలో అడిగిన సమాచారమంతా లభ్యమయ్యేటట్టుచేస్తేనే ఇది సాధ్యమని అయన అన్నారు.

సంక్షుప్త వార్తలు

జపాన్ యువరాజు ఇంటిపై బాంబు ప్రయోగం

టోక్యో, సెప్టెంబరు 20 — జపాన్ యువరాజు అనిహోటో సింధంపై నిన్న కారులో ఎదురవుతున్నవారు రెండు బాంబులు విసరారు. అవి ప్రాకారం వద్దనే ప్రేలినవి.

మహిషం ఆగ్రహానికి యువకుని బలి

జునాగడ్, సెప్టెంబరు 20— ఆగ్రహించిన ఒక మహిషం ఒక యువకుడిని తరిమి చివరకు కొమ్ములతో కుమ్మి తీవ్రంగా గాయపరిచింది. అతడు ఆసుపత్రిలో మరణించాడు.

బంగ్లాదేశ్‌లో ఆకలిచావులు

లండన్, సెప్టెంబర్ 20— ఢాకా నగరంలో మురికివాడలను నిర్మూలించడానికై ఆ వాడలోని వారికి ఏర్పాటు చేసిన శిబిరాలలో పరిస్థితి దుర్భరంగా ఉన్నదని, క్షుద్బాధవల్ల రోజుకు 30 మంది వంతున చనిపోతున్నారని సహాయక సంస్థ తెలుపుతున్నది.

ఆగాఖాన్ హానోయ్ రాక

టోక్యో, సెప్టెంబర్ 20— ఐక్యరాజ్య సమితి శరణార్థుల సహాయ కార్యక్రమాల హైకమిషనర్ సదరుద్దీన్ ఆగాఖాన్ నిన్న హానోయికి చేరుకొన్నారు.

అంగోలా ప్రత్యర్థి వర్గాల మధ్య రాజీకి యత్నం

నైరోబీ, సెప్టెంబర్ 20 — అంగోలా ప్రత్యర్థి వర్గాల మధ్య రాజీ కుదర్చడానికై మూడు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులను ఆఫ్రికా సమైక్యతా సంస్థ అధ్యక్షుడు ఇడి అమీన్ ఆహ్వానించారు.

యునెస్కో బడ్జెట్‌లో 50 లక్షల డాలర్ల లోటు

పారిస్, సెప్టెంబరు 20— ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ 1975 బడ్జెట్ ఖర్చులకు 50 లక్షల డాలర్ల లోటు వచ్చింది.

స్పానిష్ కోర్టుచే ఇద్దరు గర్భవతులకు మరణ శిక్ష

మాడ్రిడ్, సెప్టెంబరు 20— నేషనల్ పోలీసు లెఫ్టినెంట్‌ను చంపినందుకు గర్భవతులైన ఇద్దరు యువతులు, ముగ్గురు యువకులకు సైనిక న్యాయస్థానం మరణదండన విధించింది.

మరుగునపడిన ఓడరేవు 'వాడరేవు' పరిస్థితి

చీరాలకు బదు మైళ్ళలోపు దూరంలో నేడు—ఓడలరేవు కాని "వాడరేవు" వున్నది. ఒకనాడు చీరాల ప్రాంతం నుంచి చీనీ చీనాంబరాలను ఖండాంతరాలకు ఈ రేవు నుండి ఎగుమతిచేసి, భారత దేశానికి అఖండ కీర్తి, ప్రతిష్ఠలతోపాటు ధనరాసులనుకూడా తెచ్చిన ఘనత వాడరేవుకున్నదని పూర్వపు చరిత్ర చెపుతున్న సత్యం. చీరెలను హెచ్చుగాను, ఎతసంగాను నేసిన ప్రాంతంకావడం వల్ల ఈ ప్రాంతంలోనున్న పట్టణానికి చీరాల అని పేరు వచ్చివుంటుందని చరిత్రకారులు చెబుతూ వుంటారు.

అంతటి ప్రాముఖ్యం, ప్రాధాన్యత గలిగిన ఈ రేవు పట్టణం నేడు మరుగునపడిపోవడం ఆశ్చర్యాన్ని, విచారాన్ని కలిగించకమానదు. ఈ రేవును పునరుద్ధరించాలన్న పట్టుదలతో శ్రీ పోటుకూరి ఉపేంద్రప్రసాద్, కీ॥శే॥షులు దూర్వగడ్డరామనాథబాబు 1955 నుండి తీవ్ర కృషిచేశారు. దీనిని సందర్శించిన ఎంతో మంది మంత్రులు, ఉన్నతాధికారులు వాడరేవుకున్న స్వాభావిక స్వరూపాన్ని శ్లాఘించడంతోపాటు అనుభవించిన ఆహ్లాదమునకు ఆనందపడుతూ, దాని అభివృద్ధికి తగు సహాయం చేస్తామనడం తప్ప— చేసినవారు మాత్రం ఇంతవరకు కనిపడకపోవడం విచారకరం.

వాడరేవు చీరాల తాలూకాకు చెందిన గవినివారిపాలెం పంచాయతీకి చెందిన ఒక రెవిన్యూ గ్రామం. ఇప్పుడు నివసించే ప్రజలలో హెచ్చుమంది మత్స్య పారిశ్రామికులు. మిగతావారు కూడా బలహీన వర్గాలకు చెందిన నిరుపేదలు. ఇందులో పేసవి విడిది కొరకు దూరప్రాంతాల ధనికులు నిర్మించిన బంగాళాలు పడికి పైగా వున్నవి. మిగతావన్నీ పూరిపాకలే. సుమారు నాలుగు వందల కుటుంబాలు వున్న మత్స్య పారిశ్రామికులు కాకినాడ, మచి. ఆప్రాంత రేవులనుంచి చేపలుపడే సుమ్మరమునుబట్టి వస్తూపోతూ వుంటారు. ఈ రేవునుంచి నెలకు సుమారు మూడు లక్షల రూపాయల విలువ కలిగిన చేపలు, రొయ్యలు పడుతూ వుంటారని, వీటిని 20 మంది ప్రయివేటు వ్యాపారస్తులు ప్రతి రోజూ మద్రాసు, హైదరాబాద్, నాగపూర్, కలకత్తా, దూర్కెలావరకు ఎగుమతి చేస్తూవుంటారని వినికిడి. ఈ చేపల నిలువకుగాని, రవాణాకుగాని ప్రభుత్వపరంగా ఎలాంటి సౌకర్యంలేనందున రాత్రింబవళ్లు నీళ్ళల్లో మునిగి తేలుతున్న ఈ శ్రమజీవుల శ్రమకు తగిన ప్రతిఫలం రావడంలేదు.

దీన్ని రేవుగా అభివృద్ధిచేస్తే కోట్లాది రూపాయల విలువగల పుగాకును కాకినాడ రేవుకు బదులు అయిదు హైళ్ళలోపున్న వాడరేవు ద్వారానే ఎగుమతి చేసుకుంటామని, అవసరమైతే దీని అభివృద్ధిలో కొంత ఆర్థిక సహాయం కూడా చేయగలమని బి.ఎల్.టి.డి. కంపెనీవారు ఎన్నోసార్లు ప్రకటించారు. ఇకపోతే, రాజకీయ ప్రాబల్యం లోపించి పుండుండేమోనని ఈ వారంలో వాడరేవును సందర్శించిన రేవుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ డి. సుబ్బస్వామి బలోక్తి పిసిరారు. అన్నిదికన్నా విశేషమేమంటే ఈ ప్రాంతాన్ని సందర్శించే ఏ ఉన్నతాధికారిగాని, మంత్రులుగాని ఒక్క రోజయినా వాడరేవులో గడపకుండా వెళ్ళడంవల్ల ఆ వాతావరణం, సహజ సౌందర్యం ఎంతటివో ఊహించవచ్చు.

అయితే, ఇక్కడి మత్స్య పారిశ్రామికుల జీవన విధానంలోగాని, ఆర్థికాభివృద్ధిలోగాని గతంలోకన్నా ఏమీ మార్పు రాలేదు. ఇటీవల శ్రీ ప్రగడ కోటయ్య కృషిచేసి మెరకమీద ఇండ్ల స్థలాలు ప్రభుత్వంద్వారా ఇప్పించారు. కాని సముద్రానికి దూరంగా వుండలేకపోతుంటారు. వలలు, తెప్పలు మోసుకు వెళ్ళలేకపోతుంటారు. సముద్రం ఒడ్డునే ఇసుకలో వేసుకున్న ఆ పూరి గుడిసెల్లోనే నివసిస్తూ వున్నారు.

ప్రభుత్వం ఈ రేవును కనీసం చేపల రేవుగానైనా అభివృద్ధిచేస్తే ఎంతో వ్యాపారాభివృద్ధి పొందడమే గాక, నిరుపేదలైన మత్స్య పారిశ్రామికులకు శ్రమకు తగ్గ ధర అందగలదు. సముద్రంలోకి వెళ్ళి తిరిగి వచ్చేటప్పుడు రేవు గుర్తింపుకొరకు కనీసం గైడ్ లైట్లను యేర్పాటుచేయడం ఎంతైనా అవసరం. ఒక సహకార సంఘాన్ని యేర్పాటు చేసి వలలకు నూలు, నైలాన్, తెప్పలు చౌకగా సప్లయి చేయించాలి. ఆహార న్యాయంకూడా అందింపవచ్చు.

ప్రాచీన వైభవానికి ప్రతీకగా ఈనాటికి నిలచివున్న ఈ వాడరేవును "ఓడలరేవు"గా తిరిగి పునరుద్ధరించి తన పూర్వపుటొన్నత్యాన్ని పొందేటట్లు చేయడంలో ప్రభుత్వం పూనుకుంటుందా? అని ఇక్కడి ప్రజలు వేయికళ్ళతో ఎదురుచూస్తూ వున్నారు.

— "ఆంధ్రజ్యోతి" విలేకరి, చీరాల

"క్రూడ్ ఆయిల్ ధర 15 శాతం మించి హెచ్చించరాదు"

ఇరాన్ షా ప్రకటన: రేటు పెంచితే చర్చలు కొనసాగవని అమెరికా హెచ్చరిక

కోపెన్‌హాగన్, సెప్టెంబరు 20— పెట్రోలియం ఎగుమతిచేసే దేశాల మంత్రుల సమావేశం వచ్చే బుధవారం నాడు వియన్నాలో జరిగినప్పుడు, క్రూడ్ ఆయిల్ ధరను 15 శాతానికి మించి హెచ్చించకూడదని తమ దేశం పట్టుబడుతుందని ఇరాన్ రాజు నిన్న చెప్పాడు.

క్రూడ్ ఆయిల్ ధరను అయిదు నుంచి 10 శాతంవరకు హెచ్చింపుకు పెట్రోలియం ఎగుమతిచేసే దేశాలు బహుశా అంగీకరించవచ్చునని ఇరానియన్ రాయబారి అర్దేషిర్ జహేది నిన్న వాషింగ్టన్‌లో తెలియజేశారు.

ప్రస్తుత ధరపై 30, 58 శాతం రెండు సార్లు పెంచారు. ఎక్కువ ధర సంపాయించడానికి కొన్ని దేశాలు ప్రయత్నించవచ్చునని, అయితే, ఇరాన్ వాటిలో వుందిదని అయన చెప్పారు.

కిసింజర్ హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 20 — పెట్రోలు ధరలను పెంచినట్లయితే, ఎవరికీ ప్రయోజనం లేదని, జరపాలనుకుంటున్న చర్చలకు మాత్రం ప్రమాదం వస్తుందని అమెరికన్ విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ నిన్న పెట్రోలియం ఎగుమతిచేసే దేశాలను హెచ్చరించారు.

పూరీ నుంచి తిరుపతికి ఎక్స్‌ప్రెస్ రైలు

నవంబరు ఒకటినుంచి

తిరుపతి, సెప్టెంబరు 20— పూరీ నుంచి తిరుపతికి నవంబరు ఒకటవ తేదీ నుంచి సరాసరి ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని సంకల్పించినట్టు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎన్. రాజన్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలువేగాన్ని పెంచే విషయం అధికారులతో చర్చించగలమని అయన చెప్పారు.

అధికారులు విస్తృతంగా జరిపినదాడులు తీసుకున్న కఠిన చర్యలవల్ల దక్షిణమధ్య రైల్వేలో టిక్కెట్టులేని ప్రయాణాలు చాలవరకు నిలిచిపోయాయని శ్రీ రాజన్ చెప్పారు.

అజెవిడో ప్రధానిగా కొత్త పోర్చుగీసు మంత్రివర్గం

14 మందిగల క్యాబినెట్‌లో కమ్యూనిస్టులకు ఒకస్థానం

లిస్బన్, సెప్టెంబర్ 20— ప్రధాన మంత్రి తొసెవిన్ హిరో డి. అజెవిడో నాయకత్వాన కొత్త మంత్రివర్గం నిన్న ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కొత్త ప్రభుత్వంలో కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలకు, సైనిక అధికారులకు, టెక్నోక్రాట్స్‌కు ఆధిక్యత వుంది.

ఈ సంవత్సరంలో అధికారం స్వీకరించిన మంత్రివర్గాలలో ఇది నాల్గవది.

ఈ కొత్త ప్రభుత్వం ఏర్పాటు కమ్యూనిస్టులకు పెద్ద రాజకీయ ఓటమిగా భావిస్తున్నారు.

కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారోత్సవం భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 8-25 గంటలకు జరిగింది.

కొత్త మంత్రివర్గంలో 14 మంది మంత్రులున్నారు. వీరిలో సోషలిస్టులకు నాలుగు స్థానాలు. పాప్యులర్ డెమొక్రాట్స్‌కు రెండు, కమ్యూనిస్టులకు ఒకటి వున్నాయి. మిగిలినవారు సైనిక అధికారులు, టెక్నోక్రాట్స్. వీరు కమ్యూనిస్టేతర వామ పక్షానికి చెందినవారు.

ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్కో డికోస్టా గోమెజ్ వీరిచే ప్రమాణస్వీకారం చేయించారు.

23 రోజులపాటు సాగిన ప్రభుత్వ సంక్షోభం తరువాత నిన్న కొత్త ప్రభుత్వం పనిచేయడం ప్రారంభించింది.

ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ గోమెజ్ మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం రాజకీయ పరిస్థితికి సంబంధించి గందరగోళం ఏర్పడిందని, ఈ పరిస్థితిలో రాజకీయ నిర్ణయాలు తక్షణావసరాలని, దేశం క్లిష్ట ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ఇప్పుడు మాటలు గాక, పని ముఖ్యమని అన్నారు.

ప్రజా జీవనంలోను, సైన్యంలోను క్రమశిక్షణ పునరుద్ధరించాలని ప్రెసిడెంటు, ప్రధాని ఇద్దరూ చెప్పారు.

ఆర్ట్సు, లా కాలేజీల విద్యార్థుల గైర్ హాజర్

తరగతుల వేళల మార్పుకు నిరసనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 20— ఇక్కడి ఆర్ట్సు, లా కాలేజీల విద్యార్థులు వారి తరగతుల వేళలను మార్చినందుకు నిరసన సూచకంగా నేటినుంచి గైర్ హాజరు అవుతున్నారు.

ఇంతవరకు వీరి తరగతులు ఉదయం ఎనిమిది గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుండేవి. వాటిని ఉదయం పది గంటలనుంచి సాయంత్రం అయిదు గంటలవరకు మార్చడం జరిగింది. తరగతుల వేళలను మార్చడం వల్ల తాము లైబ్రరీని ఉపయోగించుకొనడానికిగాని, విశ్రాంతి తీసుకొనడానికిగాని వ్యవధి వుండదని వారు ఫిర్యాదు చేశారు.

ఈ రెండు కాలేజీలలోని మొత్తం 1500 మంది విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు.



విజయవాడ మొగల్రాజపురంలో బయల్పడిన ప్రాచీన శిల్పాలు

విజయవాడలో 4 వ శతాబ్దినాటి బౌద్ధ చిహ్నాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 20—స్థానిక మొగల్రాజపురం కొండపై బౌద్ధం కాలానికి చెందిన కొన్ని స్తూపాకార చిహ్నాలను, ఇటుకలను విజయవాడలోని పురావస్తు శాఖ అధికారులు కడచిన వారంలో కనుగొన్నారు.

పెద్దగా మలిచిన స్తూపాకార చిహ్నాలు, ఇటుకలనుబట్టి, అదేకొండలో వున్న నాలుగవ, అయిదవ సంఖ్యల గుహలనుబట్టి ఈ చిహ్నాలు క్రీస్తు తర్వాత నాలుగవ శతాబ్దికి చెందినవిగా అధికారులు ఊహిస్తున్నారు. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలోగల ఈ కొండపై గుహల హీనయాన చిహ్నాలు కలిగి ఆరవ శతాబ్దికి చెందినవిగా ఇదివరకే నిర్ధారించి వున్నారు.

ఇప్పుడు కొత్తగా కనిపించిన స్తూపాకార చిహ్నాలవద్దవున్న గుట్టను త్రవ్వినట్లు చారిత్రకాధారాలు, విలువైన వంకాలు, గుహలు బయల్పడవచ్చునని అధికారులు ఆశిస్తున్నారు. త్రవ్వకం కార్యక్రమానికి ప్రభుత్వం ధనం మంజూరు చేసింది. త్వరలోనే ఈ పని ప్రారంభిస్తారు.

కొండ అడుగు భాగాన కనిపించిన స్తూపాకార చిహ్నాలలోపాటు, కొండ ఉపరితలంలో రాతిలో మలిచిన మెట్లు, ఇటుక గుట్టలు అక్కడక్కడ కనిపించాయి. ఈ ప్రాంతాన్ని క్షుణ్ణంగా అన్వేషించడానికి పురావస్తుశాఖ ప్రయత్నాలు చేస్తున్నది.

జనవాక్యం

37 వ పేజీ నాలుగవ పేరాలో "వీరి దివ్యదృష్టి ఎంత గొప్పదో కాని వీరు నిర్మించిన పంచాంగశాస్త్ర నియమములు అతిక్రమింపక ఋతువులు, గ్రహణములు, వాతావరణ మిత్యాదులు వార లేకయే ప్రవర్తిల్లుచున్నవి" అని వ్రాశారు.

ఇదెంత అసత్యమో అందరికీ తెలుసు. అసలు ఈ పాఠంద్వారా ఖగోళశాస్త్ర విజ్ఞానాన్ని అందించడానికి బదులు, విద్యార్థికి పంచాంగశాస్త్రం గురించి తెలియచేయడానికి తేటాయించినట్టుగా వున్నది.

ఈ విధమైన అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాలనుంచి వెనువెంటనే తొలగించవలసిందిగా కోరుతున్నాము.

టి. శ్యాంషా.
అయితానగరం, తెనాలి గుంటూరు జిల్లా

కవర్లు, స్టాంపుల కొరత

ప్రకాశం జిల్లా మార్కాపురం పోస్టు ఆఫీసును ఒకటవ తేదీనుంచి హెడ్‌పోస్టాఫీసుగా మార్చినా కూడా సుమారు పది రోజుల నుంచి కవర్లు, ఇన్‌లాండ్ కవర్లు, కొన్నిరకాల స్టాంపులు దొరకక ప్రజలు ముఖ్యంగా పలకల పరిశ్రమల వారు ఇబ్బంది పడుతున్నారు.

ప్రతి రెండు మూడు నెలలకు స్టాంపులు, కవర్లు కొరత అప్పుడప్పుడు ఏర్పడుతున్నది.

ఎస్. వి. రమణయ్య,
జర్నలిస్టు, మార్కాపురం

చేనేతపని వారికి గృహనిర్మాణ పథకం

విడుపేదలయిన చేనేత పనివారు, ఇళ్ళులేక, అద్దెలు భరాయించలేక, ఒక్కకుటుంబం వుండే ఇంటిలో నాలుగు కుటుంబాలవారు వుంటూ నానా బాధలు పడుతూ దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారు.

పట్టణాలలో, గ్రామాలలో కొందరు అద్దెలను భరాయించలేక రోడ్డుప్రక్కల, ఇతర స్థలాలలో తలదాచుకొని జీవిస్తున్నారు.

ప్రభుత్వంవారు ఇళ్ళులేని చేనేత పనివారికి గృహ నిర్మాణ పథకాన్ని అమలు పరచవలసిందిగా కోరుతున్నాను.

అందె శివన్నారాయణ, కార్యదర్శి,
జిల్లా చేనేత కాంగ్రెసు గుంటూరు-1

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ప్రభుత్వానికి అప్పు నిబంధన

వ్యవసాయాభివృద్ధికై విద్యుచ్ఛక్తి కావలెనంటే ప్రభుత్వానికి బచ్చికంగా అప్పు ఇవ్వవలెననే నియమం వున్నది. శక్తిలేని రైతు, పరిస్థితి ఏమి కావాలి? కనుక ఈ నిబంధనను తొలగించి వ్యవసాయాభివృద్ధి కోసం విద్యుచ్ఛక్తి విరివిగ సరఫరా అయేటట్టు చూడవలెనని కోరుతున్నాను.

ఎస్. అబ్దుల్ సబి,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

వాచాలత్వంలో స్త్రీలకన్న పురుషులే మిన్న

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 — స్త్రీలే వసపోసిన విట్టలనే లోకోక్తి ప్రచారంలోవున్నా, నిజానికి స్త్రీలకంటే పురుషులు 2నుంచి 10రెట్లు ఎక్కువగా మాట్లాడుతారని, సోషియాలజీ ప్రొఫెసర్ వారెన్ ఫారెల్ పేర్కొంటున్నారు.

ఇటీవల మెక్సికోలో జరిగిన అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవం సందర్భంగా జరిగిన మహాసభలో ఈ విషయాన్ని ఆయన రుజువు చేశారు. దీనికై ఆయన పలు ప్రయోగాలు నిర్వహించారు.

స్త్రీలు, పురుషులు సంధానించిన సందర్భాలలో టేపురికార్డు సహాయంతో ఎవరెంతసేపు మాట్లాడారనేది లెక్కించడం ఆ ప్రయోగాలలో ఒకటి. స్త్రీలకంటే పురుషులు 2 నుంచి 10 రెట్లు ఎక్కువసేపు మాట్లాడతారని ఆ ప్రయోగంలో రుజువైనది. సమస్యల పరిష్కార బాధ్యత వహించే స్థితిలో పురుషులుండడమే దానికి కారణమని ఆ ప్రొఫెసర్ అంటున్నారు.

బొంబాయి దుర్ఘటనలో మృతుల సంఖ్య 20కి పెరుగుదల

బొంబాయి, సెప్టెంబరు 20— బొంబాయిలో నిన్న సౌధం కూలిన దుర్ఘటనలో మృతుల సంఖ్య 20కి పెరిగింది.

నేడు మరింత కూలినది కాని ఎవరికీ హాని కలుగలేదు.

4 లక్షల విలువగల నగదు, నగలు స్వాధీనం

బుల్‌దాంద్, సెప్టెంబరు 20— బుల్‌దాంద్ జిల్లా జలగోవన్ తహసిల్‌లోని సావాల గ్రామంలో ఇటీవల జరిపినదాడులలో 4 లక్షల 48 వేల రూపాయల విలువగల బంగారు నగలు నగదు పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

అశాస్త్రీయ పాఠ్యాంశాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ప్రచురించిన అరవ తరగతి తెలుగు ఉపవాచకం "నరుడు—నక్షత్రాలు" పాఠంలో శాస్త్ర వ్యతిరేకాంశాలను చొప్పించారు.

35వపేజీ చివరి పేరాలో "సూర్యుడు, చంద్రుడు, బుధుడు, శుక్రుడు, కుజుడు, గురుడు, శని, రాహువు కేతువు అనునవి నవగ్రహములు: ఇంద్ర, వరుణ అను నవగ్

పూలదండలపై శ్రీభాట్టం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 20— పూలదండల సత్కారాలు మొదలైన ఆడంబరాలతో జరిపే సభలలో పాల్గొనకుండా వుండడానికి రాష్ట్ర మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిర్ణయించుకున్నారు.

మొన్న ఇక్కడ ఏర్పాటైన వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ సమావేశానికి ఇతరమంత్రులతోపాటు హాజరైన తనను పూలమాలలువేసి సత్కరించడానికి కార్మికులు వందలాదిపూలదండలు తీసుకొని రాగా మంత్రి శ్రీ భాట్టం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ సమావేశం తరువాత వాణిజ్య మండలిలో ఏర్పాటైన సమావేశంలో కూడా ఆయన ఇదే కారణంవల్ల ఉపన్యసించలేదు. తొలుత రాష్ట్రమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తిని రాజమండ్రి వాణిజ్య మండలి నిర్వాహకులు మండలిలో జరిగే సమావేశానికి రావలసిందని ఆహ్వానించగా ఆ సమావేశానికి వచ్చే అతిథులను గౌరవించడానికి అధిక సంఖ్యలో పూలదండలను తీసుకునివస్తారు కనుక తాను దానిలో పాల్గొనలేననీ ఆయన వారికి చెప్పారు.

అత్యంత పరిస్థితి కొనసాగే ఈ సమయంలో నిరాడంబరంగా సభలు, సమావేశాలు జరపాలని మంత్రి అన్నారు.

బ్రతుకుతెరువుకు పాముల పెంపకం

కలకత్తా, సెప్టెంబర్ 20— విద్యావంతులైన నిరుద్యోగులకు ప్రత్యేక ఉపాధికల్పన కార్యక్రమం క్రింద 24 పరగణాల జిల్లాలో ఒక వెనుకగ్రాడ్యుయేట్ పాముల పెంపకాన్ని ప్రారంభించారు.

వీటిని దేశంలోని, విదేశాలలోని పాముల పార్కులకు, జంతు ప్రదర్శనశాలలకు సప్లయి చేస్తారు. వీటిని కొనేవారిలో బొంబాయిలోని హాఫ్కిన్స్ సంస్థ, కొన్ని విశ్వవిద్యాలయాలు కూడా వున్నాయి.

అంతర్ వర్ణ వివాహాలకు ప్రభుత్వం ప్రోత్సాహం

అయిదునుంచి పది లక్షల మేరకు నిధి

సమకూర్చగలమని కాకినాడలో భాట్టం ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 20— షెడ్యూల్డు కులాల కాలేజీ విద్యార్థినుల కోసం 140 వేల రూపాయల ఖర్చుతో జగన్నాథపురం బర్చ్‌స్కేర్‌లో నిర్మించనున్న హాస్టల్ భవనానికి రాష్ట్ర సాంకేతిక విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

అంతర్‌వర్ణ వివాహాలు చేసుకొన్న దంపతులకు ప్రోత్సాహ మివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

షెడ్యూల్డు కులాల, జాతుల జనాభాకు అనుగుణంగా ఉద్యోగాలలోను, విద్యా సంస్థలలోను రిజర్వేషన్ సీట్లను పెంచే విషయం కూడా ప్రభుత్వం పరిశీలించగలదని ఆయన చెప్పారు.

శ్రీ వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్తల పేరిట హైదరాబాద్, విశాఖపట్నం, కర్నూలు పట్టణాలలో మూడు భవనాలు నిర్మింపగలమని శ్రీ శ్రీరామమూర్తి తెలియజేశారు.

హైదరాబాద్‌లో భవన నిర్మాణానికి ప్రభుత్వం 280 వేల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు.

తూర్పుగోదావరిజిల్లాలో తన శాఖ చూపిన కృషిని సమీక్షిస్తూ స్కాలర్‌షిప్‌లకు, హాస్టల్స్‌కు తన మంత్రిత్వ శాఖ 60 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

మొత్తం నాలుగువేల మంది హరిజన, గిరిజన విద్యార్థులలో 3200 మందికి హాస్టల్ సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు.

జగ్గంపేట లెజిస్లేటర్ శ్రీ మంతం సర్వనాథం భవనం చూపెట్టిన వక్తలో రంగంపేటలో హాస్టల్ ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఆయన అన్నారు.

విద్యా సంస్థలలో కనీసం 15 శాతం హరిజనులను చేర్చుకొనాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో కలదని శ్రీ భాట్టం చెప్పారు.

షెడ్యూల్డ్ కులాల, జాతుల హైస్కూలు విద్యార్థులకు హాస్టల్

హైస్కూల్స్‌లో చదువుకుంటున్న షెడ్యూల్డ్‌కులాల, జాతుల విద్యార్థుల కోసం లక్షరూపాయల ఖర్చుతో నిర్మించనున్న హాస్టల్ భవనానికి విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు శంకుస్థాపన చేశారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. రామనంజీవరావు అధ్యక్షత వహించారు.

అంతర్‌వర్ణ వివాహం చేసుకొన్న దంపతుల (శ్రీ ఇ. మధుసూదనరావు, శ్రీమతి డి. లక్ష్మి) కు మంత్రి శ్రీ భాట్టం కుటుంబమిషన్ బహూకరించారు.

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ కె. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

గరల్స్ పాలిటెక్నిక్ భవనానికి శంకుస్థాపన

నరసన్న నగర్‌లో గరల్స్ పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నిన్న శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యాసంస్థలలో కాండిడేట్ తరగతులను ప్రవేశపెట్టడానికి 75 లక్షల రూపాయలు అవసరమని తెలియజేశారు.

సాంకేతిక విద్యా సంస్థలలో విద్యార్థుల అటెండెన్సుపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ గైకొంటున్నదని. వచ్చే ఏడాది నుంచి అటెండెన్సు తక్కువైన విద్యార్థులకు మినహాయింపు వుండబోదని శ్రీ భాట్టం స్పష్టంచేశారు.

సభకు విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు అధ్యక్షత వహించారు.

సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ పి.హెచ్.ఎన్.బి. శర్మ నివేదిక సమర్పిస్తూ ఈ భవనానికి 18.15 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు.

220 మంది విద్యార్థులకోసం హాస్టల్ భవనం నిర్మించడానికి 15 లక్షల రూపాయలు అవసరమని ఆయన అన్నారు.

ఇండియాలో మహిళలకోసం స్థాపించిన మొట్టమొదటి పాలిటెక్నిక్ ఇదేనని. దీన్ని 1961 లో ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు.

ఈ భవన నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తికి. పార్లమెంటు సభ్యుడు శ్రీ రామనంజీవరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

టెక్నికల్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ టి. ఆర్. దాస్, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామెళ్ళ తిరుపతిరావు, లెజిస్లేటర్లు కమలాదేవి, సావిత్రిదేవి, యాళ్ళ సూర్యనారాయణమూర్తి ప్రభృతులు వేదికపై ఆసీనులైనారు.

గ్రామ దేవత ముడుపులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 20— మహబూబ్‌నగర్‌లో ఒక గ్రామంలో నల్గురు రైతులకు ప్రభుత్వం 325 రూపాయల మేరకు ఋణం మంజూరు చేయగా ఆ రైతుల చేతికి అందినది 240 మాత్రమే. మిగిలిన 85 రూపాయలు ఋణం మంజూరుకు ఖర్చు అయినదని ఆ గ్రామ సర్పంచ్ రైతులకు చెప్పాడు.

ఈ విషయాన్ని మహబూబ్‌నగర్ కలెక్టరు మొన్న ఇక్కడ జరిగిన ఒక సభలో వెల్లడించారు. ఆ సర్పంచ్‌పై చర్య గైకొనబడుతున్నట్లు ఆయన చెప్పారు కాని సర్పంచ్ పేరు వెల్లడించలేదు.

మంజూరయిన సహాయం నిలుపుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 20— మంగళగిరి సమితి పెనుమాలి గ్రామంలోని ఎరుకల ఏనాది తదితర బలహీనవర్గాలకు చెందిన 51 కుటుంబాలకు సుమారు 5 సంవత్సరాలక్రితం ఉచితంగా నివేశన స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. వట్టాలను కూడా పంపిణీ చేసింది. తదుపరి ఇళ్ళస్థలాలను వివాసయోగ్యంగా చేసుకొనడానికి కుటుంబానికి 100 రూపాయల చొప్పున 5100 ప్రభుత్వం మంజూరు చేసింది. సుమారు అయిదు సంవత్సరాలు గడిచినా బలహీనవర్గాల జాబితా కనబడలేదని మంజూరు చేసిన ధనం పంపిణీని ఆపినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం పంపిణీకి మేమూరు శాసన సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకట్రావు కృషి చేస్తున్నారు.

క్రీడాభిరామం

మిని నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20— నేడిక్కడ మిని నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమైనాయి.

14 సంవత్సరాలలోపు వయస్సుగల వారికి మాత్రమే పరిమితం చేసిన ఈ పోటీలలో తమిళనాడు, మణిపూర్ బాలుర, బాలికల జట్లు, ఆంధ్రప్రదేశ్ జట్టు, పంజాబ్ పశ్చిమ బెంగాల్ జట్లు నాకౌట్ రీతిన చేరుకున్నాయి.

అరనైజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ పి. రంగారెడ్డి పోటీలను ప్రారంభించాడు.

పంచ బిలియర్డ్స్‌లో భారతీయుని ప్రతిభ

ఆక్లాండ్, సెప్టెంబర్ 20— ఇక్కడ జరుగుతున్న ప్రపంచ అమెచూర్ బిలియర్డ్స్ చాంపియన్‌షిప్ పోటీలలో ఇండియాకు ఎక్కువగా పాయింట్స్ తెచ్చిపెట్టే అనవాయితీగల పెథెల్ పెరియారా న్యూజిలాండ్ చాంపియన్ టామ్ యస్పెర్గ్‌ను ఓడించాడు.

6948 కోట్ల మేరకు అదనపు ఆదాయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల ఫలితంగా

అయిదవ ప్రణాళికా కాలంలో సాధ్యమని వెల్లడి

మద్రాసు నగరంలో అధికారుల దాడులలో బయల్పడిన వింతలు

మద్రాస్, సెప్టెంబరు 20— బంగారు చేపలను దాచిపెట్టడానికి తగిన చోటు లేదని ఒక సామెత వున్నది.

నగరంలోని ప్రముఖ వర్మాల ఎగుమతుల వర్తకుని ఇంటిపై వన్నుల శాఖ అధికారులు దాడిచేసినప్పుడు ఈ సామెత నిజం అని రుజువయింది. ఒక గుంటలో వారికి బంగారు చేపలు కన్పించాయి.

వన్నులు ఎగవేసేవారి కోసమై రెండు నెలలు జరిపిన ఈ దాడులలో అధికారులు నగరంలో మరికొన్ని వింతలు కనిపెట్టారు. త్యాగరాయనగర్‌లోని ఒక పారిశ్రామికుని నివాసంలో ఎలక్ట్రానిక్ పరికరాలతో పనిచేసే వస్త్రలంకారపు పడకలు కన్పించింది. విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న పడక అది. గాలిలో ఎగురుతున్నట్టు కనిపించడానికి ఆ పడకలో మంచి అలలు వస్తూంటాయి.

కీల్పాక్‌లో ఒక్కే మహిళ తన ఇంటిని "చిన్న తాజ్‌మహల్" వలె మేలిరకం పాలరాళ్ళు, పాలిష్ చేసిన నల్లరాళ్ళతో కట్టించింది.

ఒక కాగితాల కంపెనీలో అసిస్టెంటుగా పనిచేస్తున్న ఒక యువతి 'మినిబార్' వున్న ఒక విలాస భవనాన్ని కట్టించింది. రియల్ ఎస్టేట్ ఏజెంట్‌గా మారిన ఒక ఎయిర్ హోస్టెస్ పాలరాళ్ళు నేలకు పరిపించింది తన ఇంట్లో.

ఆదాయంవన్నుల శాఖ అధికారులు చెప్పినదాని ప్రకారం ఇంతవరకు 2.73 కోట్ల రూపాయల వన్నును ఎగవేసినవారి అమాంతి తీశారు.

మురకర్మ: అపరిశుభ్రత

బొంబాయి, సెప్టెంబర్ 20— నగరాన్ని పరిశుభ్రంగావుంచే బొంబాయి మునిసిపల్ బృందంవారు మొన్న కాలిబాటపై షేరంచేసే ముగ్గురు నాయీబ్రాహ్మణులను నగరంలోని గోరపమేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

గత సోమవారం నుంచి "బొంబాయిని పరిశుభ్రంగా ఉంచండి"నే మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యమం ప్రారంభించినప్పటికీ. ఈ నాయీబ్రాహ్మణులు తాము పనిచేస్తున్న ప్రాంతాన్ని అపరిశుభ్రంగా పుంచుతున్నారని కోర్టులో ఫిర్యాదు చేశారు.

తాము పేదవాళ్ళకు మాత్రమే షేరం చేస్తుండడంవల్ల జరిమానా చెల్లింపలేమని ఆ ముగ్గురూ చెప్పుకోవడంతో మెజిస్ట్రేట్ వారిని విడుదల చేశారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20— అయిదవ ప్రణాళికా కాలంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి అదనపు వనరుల సేకరణకై నిర్ణయించిన లక్ష్యాన్ని ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే సిద్ధించినట్లు రిజర్వ్ బ్యాంకి వార్షిక నివేదికనుబట్టి వెల్లడవుతున్నది.

కేంద్ర ప్రభుత్వం ఆదాయాన్ని అభివృద్ధిపరచుకొనడానికై గైకొన్న చర్యల ఫలితంగా 4480 కోట్ల ఆదాయం రాగల వనరులను సృష్టించుకొన్నది. రాష్ట్రాలు 6948 కోట్లు ఆదాయాన్నివ్వగల వనరులను సృష్టించుకున్నాయి.

రైల్వే రేట్లు పెంచడంతో సహా కేంద్రం గైకొన్న వివిధ చర్యల ఫలితంగా ప్రణాళిక మొదటి సంవత్సరంలో 690 కోట్లు, ఆ తర్వాత నాలుగు సంవత్సరాలపాటు పాలిన 935 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది.

గరిష్ఠ స్థాయిలో వనరుల సమీకరణ జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కలిపి ఇంకా 727 కోట్లు కన్పిస్తున్నది. ఇందులో కేంద్ర ప్రభుత్వ బడ్జెటులోని లోటే 697 కోట్లమేరకు ఉన్నది.

1974-75 లో కేంద్ర ప్రభుత్వపు బడ్జెటులో లోటు 247 కోట్లు మాత్రమే ఉన్నా ఆ తరువాత విజృంభించి డి.ఎ. చెల్లింపులు, రాష్ట్రాలకు హెచ్చు మొత్తాల కేటాయింపు వంటివాటి ఫలితంగా లోటు పెరిగింది.

ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే వారికాదాయం 540 కోట్లు పెంచుకొనడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొన్నాడు.

కర్నూలు జిల్లాలో భూగర్భ సంపద సర్వేకు ఏర్పాటు

శ్రీ కె. బి. నరసప్ప ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20— అత్యంత ఆధునికమైన ఎలక్ట్రానిక్ పరికరాలతో భూగర్భ పీటీవనరులను, ఖనిజసంపదను సర్వే చేయడానికై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సంస్థ సర్వే కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ప్రారంభించబోతున్నది.

రాయలసీమ అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి. నరసప్ప మొన్న ఇక్కడ ఈ విషయమై చర్చలు జరిపారు.

రాయలసీమలో సర్వే జరపడానికి 95 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని భూగర్భ సర్వేశాఖ అంచనా వేసినదని. కొత్త సంస్థ జరిపే సర్వేకు మూడువందల లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు.

రాయలసీమలోని హరిజనవాడలన్నిటికి విద్యుత్తుకి సౌకర్యం కల్పించాలని తమ సంస్థ నిర్ణయించినట్టు ఆయన అన్నారు.

వ్యవసాయోపకరణాలధరలు మరింత తగ్గింపుకు చర్యలు

—కేంద్రానికి రాష్ట్రాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్20—వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ జరిపే విధానం అధికోత్పత్తికి నిరోధంకాకుండా వుండేనిమిత్తం ఉత్పత్తికి ఎరువులు, ధాన్యం వ్యవసాయోపకరణాల ధరలు మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కొన్ని రాష్ట్రాలు కేంద్రాన్ని కోరాయి.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ వారంలో జరిపిన చర్చలలో ఉత్పత్తి ఎక్కువగా వున్న రాష్ట్రాలపై విజ్ఞప్తిచేశాయి.

పంజాబ్, తమిళనాడులలో ఆహార, వ్యవసాయ పరిస్థితి నేడు సమీక్షకు వచ్చినపుడు పంజాబ్ ముఖ్యమంత్రి, తమిళనాడు ఆహార శాఖ మంత్రి వ్యవసాయోపకరణాల ధరలు తగ్గాలని కోరారు.

నిన్న జరిగిన చర్చలనుబట్టి దాదాపు అన్ని రాష్ట్రాలలోను జరిప్ పంటలు బాగున్నట్టు తెలిసింది దాని ప్రభావం ప్రొక్యూర్‌మెంట్‌పై కూడా వుంటుందని అన్నారు.

నిన్న శ్రీ జగ్‌జీవన్‌రాంతో చర్చలు జరిపిన వారిలో కేరళ, ఒరిస్సా ముఖ్యమంత్రులు, మరికొన్ని రాష్ట్రాలమంత్రులు వున్నారు.

పంజాబ్ అధికోత్పత్తికోసం కృషిచేయడమేగాక ప్రొక్యూర్‌మెంట్ విషయంలో ప్రథమస్థానంలో వుండగలమని శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్ హామీఇచ్చినట్టు తెలుస్తున్నది.

తిరుపతిలో మ్యూజియం

శ్రీ అన్నారావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 20— కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయిస్ శాఖల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ గతరాత్రి తిరుమలకు వచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించారు.

మదురై లోవున్న మ్యూజియం మాదిరి తిరుపతిలోకూడా ఒక శిల్పకళా ఖండాల మ్యూజియంను నెలకొల్పాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి కేంద్రమంత్రి శ్రీ పాయ్ సూచించగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో ఇక్కడ ఒక మ్యూజియం ప్రారంభించడానికి దేవస్థానం అధికారులు ఇదివరకే నిర్ణయం తీసుకున్నట్టు దేవస్థానం బోర్డు చైర్మన్ శ్రీ అన్నారావు చెప్పారు.

రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ మొన్న మధ్యాహ్నం దిగువ తిరుపతికి 15 మైళ్ళ దూరాన వున్న కళ్యాణి రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ లేళ్ళ పార్కు ఏర్పాటుకు నిర్దేశించిన స్థలాన్ని పరిశీలించారు. టి.టి.డి. దీనిని ఏర్పాటు చేస్తున్నది.

వన్యమృగాల కేంద్రం స్థాపనకు కొండల అడవుల ప్రాంతం అన్ని విధాలా అనుకూలంగా వుంటుందని రాష్ట్రమంత్రి అభిప్రాయ పడ్డారు.

తరువాత ఆయన ఇక్కడ పత్రికా ప్రతినిధులతో కొండలఅడవులప్రాంతాన్ని ఒక యాత్రా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఎన్నో అవకాశాలు వున్నాయన్నారు.

శ్రీ గోపుదనాన్ని చాటిచూపే ఒకస్త్రీ జీవితగాథే 'పూజ'

పి.ఎస్.ఎమ్ ప్రొడక్షన్స్

పూజ

AVM PRODUCTIONS

నోటీసు

ఇందుమూలముగా తెలియచేయునదేమనగా 9-9-75వ తేదీ ఆంధ్రప్రభ దినపత్రికలో

శ్రీ విజయలక్ష్మి ఫిలింస్, విజయవాడ వారు

(1)గాల్‌గులాబీ నైన్‌షరాబీ (2)అంగార్ (3)కబాడీ (4)పరమాత్మ (5) ఇన్‌స్పెక్టర్ ఈగల్ (6)మగ్రూర్

చిత్రములకు ఆంధ్ర, సీడెడ్ వీరియాలకు డిస్ట్రిబ్యూటర్లుయై యున్నామని చేసిన ప్రకటన నిజము కాదు. సదరు చిత్రములు మేము వారికి డిస్ట్రిబ్యూషను నిమిత్తము ఇచ్చియుండలేదు. వారికి పై చిత్రములపై ఏ విధమైన హక్కులు లేవు. సదరు చిత్రములకు సమయుగ చిత్రమందిర్, ప్రకాశం నగర్, రాజమండ్రి-3 వారికి డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ అండ్ ఎక్స్‌ప్లాయిటేషన్ హక్కులు గలవు.

ఈ చిత్రముల నిమిత్తము ఏ విధమైన ఎగ్రిమెంట్లుగాని ఇతరములైన హక్కులు శ్రీ విజయలక్ష్మి ఫిలింస్‌వారి ద్వారా ఎవరైనను తీసుకొన్నయెడల వారి స్వంత బాధ్యత కాగలదు. మేము బాధ్యులము కాము.

త్రిమూర్తి పిక్చర్స్,
సత్యన్నారాయణపురం, విజయవాడ.

సుఖదాంపత్య జీవితం పొందండి!

భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)

సెక్స్ స్పెషలిస్టుతో సంప్రతించండి.

శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, నుఖవ్యాధులు, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరములబలహీనతకు విదేశీ ఎలక్ట్రిక్ మెషిన్‌తోను, మందులతోను చికిత్స చేయబడును. సంప్రతించువేళలు: ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు. సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం.9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ-3. ఫోన్: 74658

జగ్గయ్యపేట, శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కాలేజీకి చెందిన

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద రాబడిన భూముల విక్రయము

నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద చేర్చబడి ప్రథమ దశలోనే, మాగాణి సాగులోనికి వచ్చునటువంటి ఈ క్రింద ఉదహరించిన భూములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. వివరములు కావలసినవారు క్రింది అడ్రస్ వారిని సంప్రతించి తెలుకోగలరు. ఈ ప్రకటన జరిగిన తేదీ నుండి 20 రోజులలోగా బరీదు చేయదలచినవారు తమ ఆఫర్లు పంపగోరుచున్నాము. విక్రయ తుది నిర్ణయము మానేజిమెంటువారి నిర్ణయమునకు లోబడియుండును.

వివరములు

గ్రామము	భూమి సర్వే నెంబరు	విస్తీర్ణము
		ఎ—సెంట్లు
బలుసుపాడు	65	13—37
,,	70	19—63
,,	84	5—20
అనుమంచిపల్లి చెరువు లోతట్టు	187/3	4—28

ఇట్లు,
జి. నాగేశ్వరరావు
సెక్రటరీ & కరస్పాండెంట్
కళాశాల పాలకవర్గము

జగ్గయ్యపేట.
ది. 19—9—75

గ్రామ పంచాయతీ, కుందేరు

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 250/75 తేదీ 19—9—75

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా, కుందేరు గ్రామ పంచాయతీలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు ది. 29—9—75 వ తేదీ సోమవారం మధ్యాహ్నం గం. 3—00లకు ఈ దిగువ సంతకము చేసినవారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని కంట్రాక్టరులనుండి పంచాయతీ కార్యాలయములో టెండర్లు స్వీకరింపబడును. అదేరోజు గం. 3—30 ని. లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును. ధరావతు (నిక్షేప) చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు.

క్ర. సం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసినధరావతు
		రు.	రు.
	(A) కుందేరు గ్రామములో		
1.	బ్రాహ్మణ బజారు రబ్బీషు రిపేరు	550—00	28—00
2.	అమ్మదయాపేటి రబ్బీషు రిపేరు	700—00	35—00
3.	కూరపాటివారి వీధి రబ్బీషు రిపేరు	550—00	28—00
4.	వీరయ్య వీధి రబ్బీషు రిపేరు	1400—00	70—00
5.	పట్టాభిరోడ్డు రబ్బీషు రిపేరు	1100—00	55—00
6.	రంగా బజారు రబ్బీషు రిపేరు	620—00	31—00
7.	ముత్యాలమ్మ వీధి రబ్బీషు రిపేరు	550—00	28—00
	(B) కంటలంపాడు గ్రామములో		
8.	వీరేశలింగం బజారు రబ్బీషు రిపేరు	1900—00	95—00
9.	కందలంపాడు పెయిన్ బజారు రబ్బీషు రిపేరు	2000—00	100—00
10.	పోతరాజు ఏనురత్నం వీధి రబ్బీషు రిపేరు	900—00	45—00

(సం) కె. పూర్ణచంద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సెప్టెంబర్ 25 విడుదలై

చిత్రవిచిత్ర పరీక్షలతో అల్లరిచేసి అందాలబాగ్దాద్‌రాణిని గెలిచిన ఒకవీరుని సాహస కథ

ప్రజలు, పత్రికలు ఏకగ్రీవముగా ప్రశంసిస్తున్న చిత్రం!

ఒకయువతియదార్థగాథ

లక్ష్మణరేఖ

ఈనాడు పత్రికల్లో మీరు చదువుతున్న నిజం!

లక్ష్మణరేఖ

ప్రతి స్త్రీ చూసితీరవలసిన సంచలనచిత్రం!

లక్ష్మణరేఖ

తారకరామ, శ్రీతారకరామ కథాభారత్



నువ్వెవరు-ఆ బట్టెవరు? నిజం చెప్పుగారి నిజం నిప్పులాంటిది. అది బయటపడితే దానికి గాలి తోడై దావాగ్నిలా వ్యాపిస్తుంది సర్వనాశనం చేస్తుంది. అడుగడుగునా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్న అబలను.

శ్రీరామకృష్ణాలు

వైజయంతిపాళి



ముందు మీ తమ్ముడు తర్వాత మీ జేబుల్ని ఖాళీ చేయబోతున్న మంచిబంధువు తిరంగ!

సమతా అర్పణ



'వాషింగ్టన్ ప్రయాణంలో ఎట్టి మార్పులు లేవు'

ఇండో-అమెరికన్ సంయుక్తసంఘ సమావేశంలో పాల్గొనేది ఖాయమని శ్రీ చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19—అక్టోబరు 6,7 తేదీలలో జరిగే ఇండో-అమెరికన్ సంయుక్త సంఘం సమావేశంలో పాల్గొనే నిమిత్తం తాను వాషింగ్టన్ వెళ్ళే కార్యక్రమంలో ఎట్టి మార్పులేదని విదేశాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడిక్కడ చెప్పారు.

న్యూయార్క్ వెళ్ళేముందు ఆయన ఒక ప్రకటనచేస్తూ, న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ వెళ్ళి, ఇండో - అమెరికన్ సంయుక్తసంఘం సమావేశంలో పాల్గొనున్నట్టు తెలిపారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు.

సమితిలో ఉత్తర,దక్షిణవియత్నాంలు తాము పొందవలసినస్థానం ఇంకా పొందలేకపోవడంపట్ల శ్రీ చవాన్ విచారం వ్యక్తంచేశారు. ఈ విషయం అసెంబ్లీ చర్చిస్తుందన్నారు.

పేదరికం, రగిలంత 'అభివృద్ధిలేక పోవడాన్ని తొలగించక పోతే, శ్రీలు, పురుషులు, పిల్లలకు సుఖమయభవిష్యత్తు, రక్షణ లేదని శ్రీ చవాన్ అన్నారు.

ఈసారి జనరల్ అసెంబ్లీలో పెక్కు కార్యక్రమాలున్నాయని శ్రీ చవాన్ చెప్పారు.

ప్రపంచంలో భద్రతకు, శాంతికి ప్రమాదకరంగా వున్న సమస్యల గురించి చర్చించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

పేదలకు ఉచిత న్యాయ సహాయ పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19— పేదలకు ఉచిత న్యాయసౌకర్యం కల్పించడానికి ఉద్దేశించిన పథకం వివరాలను రూపొందించడం జరుగుతున్నదని, త్వరలో దానిని ప్రకటించడం జరుగుతుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి తన శాఖకు సంబంధించిన పార్లమెంటరీసలహా సంఘం సమావేశంలో నేడు వెల్లడించారు.

ఈ అంశంపై పరిశీలన జరిపిన కమిటీ సమర్పించిన నివేదిక పట్ల రాష్ట్రాలు అంతగా ఉత్సాహం చూపడం లేదని, అయినా ఈ పథకం అవసరం దృష్ట్యా అతిత్వరలో దానిని అమలు పరచడానికి కేంద్రం చర్యలు గైకొంటున్నదని ఆయన అన్నారు.

రైతులకు విరివిగా ఋణాలు

టంగుటూరు స్టేట్ బ్యాంకి ప్రారంభోత్సవం సభలో శ్రీ పోతుల చెంచయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 20—ప్రకాశం జిల్లాలో స్టేట్ బ్యాంకి ఆఫ్ ఇండియా 19వ బ్రాంచికి టంగుటూరులో జిల్లా కలెక్టరు శ్రీ కె. స్వామినాథన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పూర్తిగా ఆర్థిక, వ్యవసాయిక, పారిశ్రామిక రంగాలలో వెనుకబడి వున్నదని, వాటి అభివృద్ధికి విరివిగా ధన సహాయం చేయవలసిన, ఋణాలను మంజూరుచేయడంలో టంగుటూరు శాఖ ఆదర్శంకావలెనని కోరారు.

సమితిలోని జమ్ములపాలెం హరిజనులకు పాడిగేదెల కొనుగోలుకు ఒక్కొక్కరికి రెండు గేదెల పంతున 19 మందికి 53,200 రూపాయలను బ్యాంకి తరపున సమితి అధ్యక్షులు శ్రీ కేశవరపు రామలింగారెడ్డి పంచిపెట్టారు.

ఒంగోలు ఏజంటు శ్రీ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ, గతంలో తమ బ్యాంకి వడ్డీ వ్యాపార సరళిలో పనిచేసేది. ప్రస్తుతం వెనుకబడినవారి సేవకు కృషి చేస్తున్నదని, తాత్కాలికంగా ప్రపంచ బ్యాంకి నుంచి తొమ్మిది శాతం వడ్డీకి ఋణాన్ని తెచ్చి పేదవర్గాలవారికి నాలుగున్నర శాతం వడ్డీతో అప్పులను ఇస్తున్నామని వెల్లడించారు.

సభకు అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ పోతుల చెంచయ్య ఈ ప్రాంత రైతులకు వ్యవసాయిక ఋణాలను విరివిగా ఇవ్వవలెనని విజ్ఞప్తి చేశారు.

తొలుత టంగుటూరు శాఖ మేనేజరు శ్రీ సిహెచ్. పాండురంగారావు స్వాగతం పలికారు. చివరిలో శ్రీ టి. వి. సుబ్బయ్య వందనసమర్పణ చేశారు.

ఏడు కిలోమీటర్లు నాలుగేళ్ళు ప్రయాణం చేసిన పోస్టు కార్డు

సూరత్, సెప్టెంబరు 19— ఏడు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయడానికి పోస్టుకార్డుకు దాదాపు నాలుగు సంవత్సరాలు పట్టింది.

ఆ కార్డును అంకాలేశ్వర్ తాలూకా స్వతంత్రపార్టీ మాజీ అధ్యక్షుడు 1971 నవంబరు ఏడవ తేదీన బ్రోచ్‌లోని ఒక పార్టీ కార్యకర్తకు పోస్టుచేశారు.

గత 10వ తేదీన ఆ కార్డు ఆ కార్యకర్తకు చేరింది.

'ఎన్నికల సంస్కరణలపై ఏకపక్ష నిర్ణయం జరుగదు'

—కేంద్ర మంత్రి శ్రీ గోఖలే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19—ప్రతిపక్షాలతో సమగ్రమైన చర్చల అనంతరమే ఎన్నికల సంస్కరణలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం కోరుతున్నదే గాని, ఏక పక్షంగా నిర్ణయాలు గైకొనాలని కోరడంలేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే నేడిక్కడ చెప్పారు.

తన మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగించారు.

గుజరాత్ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలతో మూడు దఫాలు చర్చలు జరిపిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలలో ఎన్ని మార్పులు చేసినంది శ్రీ గోఖలే గుర్తుకు తెచ్చారు.

పార్లమెంట్ జాయింట్ సెలెక్ట్ కమిటీ సిఫారసుల ప్రాతిపదికగా ఎన్నికల చట్టాన్ని సంస్కరించే బిల్లు ఏడాదిగా లోకసభ పరిశీలన నిమిత్తం పెండింగ్‌లో వున్నట్టు శ్రీ గోఖలే వెల్లడించారు.

రాజ్యాంగాన్ని ఏ విధంగా సవరించనున్నదీ చెప్పగా ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఎక్కువ పుష్టినిచ్చే కొత్తరకం ప్రొటీన్లు

మాస్కో, సెప్టెంబరు 19— సోవియెట్ శాస్త్రజ్ఞులు తయారు చేసిన కొత్తరకం ప్రొటీన్లవల్ల ప్రపంచంలో ఆహార సమస్య చాలవరకు తీరుతుందని ఏ. పి. ఎన్. వార్తాసంస్థ పేర్కొంది.

ఈ ప్రొటీన్లను మానవ ఆహారంలోగాని, పశుగ్రాసంలోగాని వాడవచ్చని ఆ సంస్థ తెలిపింది.

వీటివల్ల పశువుల ఉత్పత్తిశక్తి పెరుగుతుంది. వీటిని పారిశ్రామికంగా ఉత్పత్తి చేయవచ్చు, ఇది మానవులకు హాని చేయనట్టిది.

ప్రధానికి మద్దతుగా కాకినాడలో బ్రహ్మాండమైన ఊరేగింపు

ఆర్థిక కార్యక్రమాన్ని బలపరచవలసిందిగా భాట్టం, బత్తిన, మండలి ప్రభృతి ప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 20— ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక పథకానికి మద్దతుగా కాకినాడలో నిన్న సాయంత్రం బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శన జరిగింది.

కాకినాడలో ఇటీవలికాలంలో ఎన్నడూ ఇంత పెద్ద ప్రదర్శన జరగలేదని పొరుగు చెబుతున్నారు. ఈ ప్రదర్శనను తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేసింది.

ప్రదర్శనకు రాష్ట్ర పంచాయతీ శ్రీ మండలి కృష్ణారావు, శ్రీ బత్తిన సుబ్బారావు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నాయకత్వం వహించారు.

మైలు పొడవు వున్న ఈ ప్రదర్శనలో సూడా లారీలు, రెండు వందల సైకిల్ రిక్షాలు, 25 ట్రాక్టర్లు, వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. వివిధ కార్మిక ఉద్యోగ సంఘాలవారు కూడా ఎత్తాకాలు చేబూని ఊరేగింపులో పాల్గొన్నారు.

శ్రీ రామదాస్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్, సర్వారాయ చెక్స్‌టైల్ వర్కర్స్ యూనియన్, శ్రీ పట్టాభిరామ సిండికేట్, గోపాల్ ఆటో సర్వీస్, బోటు యార్డు, పద్మ ఇండస్ట్రీస్ కార్మికులు కాకినాడ ప్రింటర్స్, లారీ ఓనర్లు, మోటార్ జనరల్ ఇంజనీరింగ్, రెవిన్యూ డివిజనల్ వర్కర్లు, మంగళ్ళు, రిక్షాకార్మికులు, కాంగ్రెసు సేవాసంఘం, యానాది సేవా సంఘం వంటి సంస్థలకు చెందినవారు, వెనుకబడిన తరగతులకు చెందినవారు అత్యుత్సాహంతో ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

ఊరేగింపుకు ముందు మూడు బ్యాండు దళాలు నడిచాయి. కాకినాడ మర్చంట్స్ అసోసియేషన్ తరపున ప్రధాని నిలువెత్తు ఫొటోతో అలంకరించబడిన రథం కూడా ఈ ప్రదర్శనలో ఏర్పాటు కావడం జరిగింది.

పార్లమెంటు సభ్యులు మల్లిపూడి శ్రీరామ సంజీవరావు, జి. కమలాదేవి, వై. సావిత్రీదేవి, పంతం పద్మనాభం, వై. సూర్యనారాయణమూర్తి, వి. జోగిరాజు, బి. గోపాలకృష్ణ ప్రభృతి ప్రముఖులు కూడా ఊరేగింపులో పాల్గొన్నారు.

మాజీ మంత్రి శ్రీ తోట రామస్వామి, శాసనసభ్యులు శ్రీ పుండవల్లి సత్యనారాయణమూర్తి, పుట్టా వెంకటరమణమూర్తి, పొన్నమండ రామచంద్రరావు, ముళ్ళపూడి సూర్యనారాయణ, పర్వత వెంకట నరసింహారావు, బోళ్ళ సత్యనారాయణమూర్తి, తోట వెంకట సూర్యనారాయణ, కంటిపూడి కమలాదేవిగారలు ఊరేగింపులో పాల్గొన్నారు.

బ్రహ్మాండమైన ఈ ఊరేగింపు సమావేశ స్థలికి చేరడానికి మూడు గంటలు పట్టింది.

ప్రధానికి మద్దతు

ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వంలో పరిపూర్ణ విశ్వాసాన్ని, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి పూర్తి మద్దతును ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రకాశం జిల్లా పరిషత్తు చైర్మన్ ఆదర్శం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 20—ప్రకాశం జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ పోతుల చంచయ్య తమకు కలమిగులు భూమి 7.01 ఎకరాలకు ఎట్టి నష్టపరిహారం లేకుండా ప్రభుత్వానికి అప్పగించనున్నట్టు తెలియచేశారు.

శ్రీ చెంచురామానాయుడు మృతికి శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతాపం

ఒంగోలు, సెప్టెంబరు 20— కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకాశం జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ పోతుల చెంచయ్యకు పంపిన సందేశంలో "శ్రీ చెంచురామానాయుడు మరణించాడన్న వార్త పత్రికలలో చదివి దిగ్భ్రాంతుడనయ్యాను" అన్నారు. ఆయన తన మంత్రివర్గ సహచరుడని, జిల్లాలో ప్రముఖ కాంగ్రెసునాయకుడని, మౌనంగా పనిచేసే కార్యశీలి అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ సందేశంలో చెంచురామానాయుడును అభివర్ణించి, తన హృదయపూర్వక సంతాపాన్ని స్వర్గీయుని కుటుంబానికి తెలియచేయవలసిందిగా శ్రీ చెంచయ్యను కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు

వరంగల్లులో అధికారి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు సెప్టెంబరు 20—ద్రయివర్లు టెక్నికల్ అసోసియేషన్ కేంద్రఅధ్యక్షులు శ్రీ కె.ఎం.రసూల్ మొన్న వరంగల్ జిల్లా ద్రయివర్లు, టెక్నికల్ అసోసియేషన్ పదవ వార్షికోత్సవాల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్తు హాలులో ఏర్పాటుచేసిన సభకు అధ్యక్షతవహిస్తూ, ద్రయివర్ల సమస్యలను పరిశీలించి, వాటి సత్వర పరిష్కారానికి తగువర్యలను గైకొనవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశాడు.

జిల్లాపౌరసంబంధాల అధికారి శ్రీవెంకట నారాయణ మాట్లాడుతూ, ఉద్యోగవిరమణ చేసిన ద్రయివర్లుకూడా సంఘం కార్యకలాపాలలో ఉత్సాహంగా పాల్గొనాలని హితవు పలికారు.

వరంగల్లు శాఖ ద్రయివర్లు టెక్నికల్ అసోసియేషన్ వీహార్ వరదబాధితుల నిధికి ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వడానికి తీర్మానించారు.

జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ చంద్రవదన్, ద్రయివర్లు, నాలుగవ తరగతిఉద్యోగులు గృహాలను విస్తరించుకోవడానికి స్థలాలను ఇవ్వవలెనని అభ్యర్థించారు.

జనగాంలో పనిచేస్తున్న ఫ్యూన్‌లు, ద్రయివర్లకు నిప్పాటర్ల ఇచ్చారని జనగాం తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ రామస్వామి వెల్లడించారు.

ద్రయివర్లకు, ద్రయివర్ల సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి కావలసిన ఇండ్ల స్థలాలను సమకూర్చడం జరుగుతుందని వరంగల్లు సబ్‌కలెక్టర్ శ్రీ ఎస్. పి. నాయుడు హామీ ఇచ్చారు. యూనిఫారం వంపిణీ, ఓవర్‌టైం బార్లీలను సక్రమంగా ఇవ్వడం, 15 శాతం హెచ్. ఆర్. ఎ. ఇవ్వడం వంటి చర్యలను త్వరగా తీసికొనగలమనికూడా ఆయన హామీ ఇచ్చారు

వడ్డెపల్లిలో 49 మంది ద్రయివర్లు గృహాలు నిర్మించుకొనడానికి 3.6 ఎకరాల స్థలాన్ని మంజూరుచేసినందుకు జిల్లా కలెక్టరును అభినందిస్తూ, మిగిలిన 90 మంది ద్రయివర్లకుకూడా ఇండ్ల స్థలాలను కేటాయించవలసిందిగా జిల్లా ద్రయివర్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డి. వెంకటయ్య విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్తులో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ద్రయివరు శ్రీ రజాక్‌కు సంఘం ద్వారా బహుమతిని ఇచ్చారు.

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధికి గౌరవ కార్యదర్శిగా పనిచేసిన రాకూర్ హరిప్రసాద్ లాటరీల రూపంలో వచ్చిన నిధులను అపారంగా దుర్వినియోగం చేశాడని ఆరోపణ. ఈ విషయం 1970 ప్రారంభంలో రాష్ట్ర ఉభయ శాసనసభలలో పెద్ద సంచలనం తెచ్చింది.

అప్పటి హోం మంత్రి శ్రీ వెంగళరావు ఉత్తర్వులపై రాష్ట్ర రహస్య సమాచార శాఖ కూలంకషమైన దర్యాప్తు చేసిన అనంతరం రాకూర్ హరిప్రసాద్‌ను అరెస్టు చేసిన అనంతరం, బెయిల్‌పై విడుదల చేశారు.

హోం కార్యదర్శి ప్రాథమిక దర్యాప్తు అనంతరం సంక్షేమ నిధి గౌరవ కార్యదర్శి హోదా నుంచి హరిప్రసాద్‌ను తొలగించారు. తదుపరి కొంతకాలానికి దుర్వినియోగం, మోసం మరి పెక్కు ఆరోపణలపై కేసులు పెట్టారు.

1971 నుంచి హరిప్రసాద్‌పై పది కేసులు విచారణ జరఎవలసి వుందని తెలిసింది. హరిప్రసాద్ అధికారాన్ని దుర్వినియోగం చేశాడని మూడులక్షల రూపాయలవరకు నిధులను కుంభకోణం చేశాడని ఆరోపణ.

మోసం, నమ్మకద్రోహం, అకౌంట్స్ తప్పురాయడం మున్నగు ఆరోపణలపై విచారణ కూడా జరిగింది. ఆరవ నగర మేజిస్ట్రేటు వద్ద కేసులు పరిశీలనలో వున్నాయి.

నగర న్యాయస్థానాల పునర్వ్యవస్థీకరణ జరిగిన అనంతరం హరిప్రసాద్ పైనగల కేసులను చీఫ్ మేజిస్ట్రేట్ అరవ మేజిస్ట్రేట్ నుంచి తన కోర్టుకు బదిలీ చేశారు.

సెప్టెంబరు 16 వ తేదీన చీఫ్ మేజిస్ట్రేట్ శ్రీ రామ్‌సారాయణ్‌రెడ్డి విచారణ ప్రారంభించగా అరవ కోర్టునుంచి కేసులను చీఫ్ కోర్టుకు బదిలీ చేయడానికి గల అధికారాన్ని, అర్హతను సవాలు చేస్తూ నిందితుడు హరిప్రసాద్ పిటిషన్ పెట్టాడు.

చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ నియామకం సక్రమంగా జరుగలేదని అందువల ఆయన ఇచ్చే నిర్ణయాలు ఏవీ చట్టసమ్మతం కాజాలవని నిందితుడు వాదించాడు.

స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. సీతాపతి కేసు కార్యక్రమాలను కొపాడడానికి అభ్యంతర దరఖాస్తు దాఖలుచేశాడు

ప్రభుత్వం, హైకోర్టు జంటనగరాలలోని వివిధ న్యాయస్థానాలు, చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్టు నోటిఫికేషన్ జారీచేసినదని అన్నారు.

మాతన క్రిమినల్ శిక్షాస్మృతి సూత్రాల క్రింద నోటిఫికేషన్ చెల్లబడి అవుతుందని, అందువల్ల న్యాయపర్యవేక్షకాధికారాలను నిర్వర్తిస్తూ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కేసులను బదిలీచేశారని హరిప్రసాద్ న్యాయ విచారణ జరిపే అధికారం కోర్టుకు కలదని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదించాడు.

అధికోత్పత్తికి వివిధ శాఖల మధ్య సమన్వయం

మహబూబ్‌నగర్‌లో శ్రీ చొక్కారావు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 20— చెరువులు, బావులలో లభ్యంకాగల నీటిని మరింత భూమి సాగుకు వినియోగించుకొనవలసిన ఆవశ్యకత గురించి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. చొక్కారావు నొక్కి చెప్పారు.

మహబూబ్‌నగర్‌లో మొన్న రాబీ ఉద్యమం ప్రారంభోత్సవం జిల్లా వ్యవసాయశాఖ అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ల మహాసభలో ప్రసంగిస్తూ వ్యవసాయంలో సంబంధంగల శాఖలు—సహకార, పంచాయతీరాజ్, ఎగ్జిక్యూటివ్ సమన్వయంలో పనిచేసి రైతుకు తోడ్పడాలని, తద్వారా రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు పెరుగుతాయని మంత్రి ఉద్ఘాటించారు.

బలహీనవర్గాలకు అవసరమైన ఋణాలను వ్యవసాయ శాఖతోపాటు వాణిజ్య సహకార బ్యాంకులు కూడా అందజేయగలవని ఆయన అన్నారు.

తమ స్కేల్స్ సవరించాలని, తమను గెజిటెడ్ ఆఫీసర్లుగా చేయాలని అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్లు చేస్తున్న విజ్ఞప్తి గురించి ప్రస్తావిస్తూ, దీన్ని సానుభూతితో పరిశీలించగలమని శ్రీ చొక్కారావు హామీ నిచ్చారు.

మంత్రి బావులు, చెరువులలో నీటిని సద్వినియోగం చేయాలని చెబుతుండగా జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి మంత్రి ప్రసంగానికి అడ్డుతగిలి విద్యుచ్ఛక్తి బిల్లులు పూర్తిగా చెల్లించినప్పటికి తన మోటార్ సెట్టుకు విద్యుచ్ఛక్తిని తొలగించవలసిందిగా బెదరిస్తున్నారనిఅన్నాడు. విద్యుచ్ఛక్తి శాఖలో అకౌంటింగ్ సరిగా లేనందువల్లనే ఈ పరిస్థితి ఏర్పడినట్టు శ్రీ రెడ్డి చెప్పాడు.

ఇటువంటి కేసులు తన దృష్టికి తీసుకొని వచ్చిన పక్షంలో ఆఫీసర్లపై తీవ్ర చర్యలు గైకొనగలమని మంత్రి హామీ నిచ్చారు.

ఐ. ఎం. ఎస్. ఋణాల పంపిణీకి గ్రామ స్థాయినుంచి పథకాలు రూపొందించడం అవసరమని వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. ఆర్. రావు చెప్పారు.

జిల్లాలో ఐ. ఎం. ఎస్. ఋణాలక్రింద 40 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు శ్రీ కాశి పాండ్యన్ వెల్లడించారు.

జిల్లాలో ఖరీఫ్ పంట కార్యక్రమానికి 87 లక్షలు మంజూరు చేయగా, రాబీపంట కార్యక్రమానికి 18 లక్షలు మాత్రమే మంజూరుచేశారని, ఇది చాలా తక్కువ మొత్తమని, దీన్ని పెంచాలని జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి కోరారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి అధ్యక్షత వహించాడు. ఈ సభలో కల్వకుర్తి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పాండురంగారెడ్డి, వ్యవసాయశాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎం. బేగ్‌లుకూడా ప్రసంగించారు.

సభా ప్రారంభంలో జిల్లా వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ రఘురామారెడ్డి స్వాగతం చెప్పాడు. కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. దత్తు నివేదిక సమర్పించాడు.

ఈ సభకు ముందు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చొక్కారావు ఇక్కడకు అయిదు కిలోమీటర్ల దూరంలోని పిల్లలమర్రిలో ట్రాక్టర్‌లో దున్నడానికి ప్రారంభోత్సవం చేశారు. పండ్లతోటలు నాటడానికికూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు.

కృష్ణాజిలాలో 7 గురు ఎస్. ఐ ల రిటైర్‌మెంట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 19— కృష్ణా జిల్లాలో ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరును, ఏడుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను, 17 మంది హెడ్ కానిస్టేబుల్స్‌ను, 27 మంది కానిస్టేబుల్స్‌ను నిర్బంధంగా రిటైర్ చేయించడం జరిగింది.

అసమర్థులు,అవినీతిపరులై 50 సంవత్సరాలు పైబడి వయసువున్న, లేదా 25 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసిన ఉద్యోగులను ఎరివేసే కార్యక్రమంలో భాగంగా వీరి రిటైర్‌మెంట్ జరిగింది.

ఏడుగురు ఎస్. ఐ. లలో నలుగురు విజయవాడ పట్టణానికి చెందినవారు.

తాడేపల్లిగూడెంలో ఆర్. ఎం. ఎస్. సార్టింగ్ ఆఫీసు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 20— ఇక్కడి ఆర్. ఎం. ఎస్. సార్టింగ్ ఆఫీసుకు శాసనసభ్యుడు శ్రీ ఈలి ఆంజనేయులు ఇటీవల ప్రారంభోత్సవంచేశారు. ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ భవనం నిర్మించారుకాని తగు సౌకర్యాలు కల్పించలేదని అన్నాడు.

ఇక్కడ తగు సిబ్బందిని నియమించాలనికూడా శ్రీ ఆంజనేయులు సూచించాడు.

సభకు స్థానిక వాణిజ్యమండలి కార్యదర్శి శ్రీ రామచంద్ర అగర్వాల్ అధ్యక్షత వహించారు.

ఆర్. ఎం. ఎస్. విశాఖపట్నం సూపరింటెండెంటు శ్రీ ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ నాయంత్రం ఆరు గంటల వరకు రిజిస్ట్రేషన్ సౌకర్యాలు కల్పించగలమని చెప్పారు.

పశ్చిమగోదావరి పోస్టుఆఫీసు సూపరింటెండెంటు శ్రీ డి. వి. భద్రం, శ్రీ కె. గోపాలకృష్ణయ్య ప్రభృతులుకూడా ప్రసంగించారు.

ఆర్. ఎం. ఎస్. ను మెయిల్, జనతా ఎక్స్‌ప్రెస్‌లు మాత్రమేగాక ఇతర రైళ్ళలోకూడా పంపే విషయమై రైల్వే బోర్డులో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నామని, ఇందుకు రైల్వేబోర్డు అనుమతింపగలదని ఆశిస్తున్నామని విశాఖపట్నం డివిజనల్ ఆర్. ఎం. ఎస్. సూపరింటెండెంటు శ్రీ లక్ష్మణరావు పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతీయ విలేకరుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. వర్మకు చెప్పారు.

సంతాప సభ

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ ప్రథమ చైర్మన్ డాక్టర్ కోడే వెంకటరావు మృతిపట్ల సంతాపం తెలియచేయడానికి స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీ సి. ఎస్. సింగ్ అధ్యక్షతన సభ జరిగింది.

డాక్టరు వెంకటరావు గుణగణాలను ప్రస్తుతిస్తూ పలువురు ప్రసంగించారు.

నవంబరునుంచి దిగువసీలేరు ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తి

భద్రాచలం, సెప్టెంబరు 20—ఖమ్మం జిల్లా మోటుగూడెం వద్ద దిగువ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు మొదటి యూనిట్ వచ్చే నవంబరు నుంచి ఉత్పత్తి ప్రారంభిస్తుంది.

ఈ యూనిట్ ఉత్పాదకశక్తి 110 మెగావాట్లు.

ఈ ప్రాజెక్టు క్రింద మొత్తంమీద నాలుగు యూనిట్లు ప్రారంభిస్తారు. ప్రతి యూనిట్ ఉత్పాదకశక్తి 110 మెగవాట్లు వుంటుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం 95 కోట్లు వుంటుందని అంచనా.

ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ సిహెచ్. ప్రసాదరావు యు. ఎన్. ఐ. విలేకరితో మాట్లాడుతూ దోణకరివద్ద డామ్ నిర్మాణం ఫోర్షే డామ్ నిర్మాణం లాంటి సివిల్‌వర్క్సు, పుల్లూరు వద్ద ఎలెక్ట్రికల్ వర్క్సు కొనసాగుతున్నట్టు తెలియజేశారు.

వచ్చే మార్చిలో రెండవ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

మూడు, నాలుగు యూనిట్లకు అవసరమైన పరికరాలను హరిద్వారంలోని బోరల్ హెవీ ఎలెక్ట్రికల్స్ సప్లయి చేస్తుందని శ్రీ ప్రసాదరావు తెలియజేశారు.

ఖమ్మం జిల్లాలో ఋణాలు

1975-76 సంవత్సరం ఖరీఫ్ పంట కాలంలో వ్యవసాయ ఋణాల క్రింద అరుకోట్ల 10 లక్షలు మంజూరుచేసినట్టు జిల్లా కలెక్టరు శ్రీ పి.వి.ఆర్.కె ప్రసాద్ ప్రకటించారు.

ఆయన మొన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ మొత్తంలో ఎరువులు, విత్తనాల క్రింద 2 కోట్ల 20 లక్షలు ఇచ్చినట్టు తెలియజేశారు.

మొత్తం వున్న 20 లక్షల హెక్టార్లలో లక్ష హెక్టార్లలో అధిక రాబడి పంట పండించినట్టు కూడా కలెక్టర్ శ్రీ ప్రసాద్ తెలియజేశారు.

రాజ్యాంగం 39 వ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు విచారణ సమాప్తి

నిర్ణయం ప్రకటించకుండానే హైకోర్టు తీర్పుపై శ్రీమతి గాంధి అప్పీలు విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19—రాజ్యాంగం 39 వ సవరణ చట్టం చెల్లుబడి విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి "మరికొంత యోచన" అవసరమని సుప్రీంకోర్టు నేడు పేర్కొని, ప్రధాని ఎన్నిక కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై వాదనలను ప్రారంభించవలసిందిగా కోరినమీదట శ్రీమతిగాంధి తరపున శ్రీ ఎ. కె. సేన్ రెండు గంటల పాటు వాదన సాగించారు. ఆ సమయంలో కోర్టు జోక్యం కల్గించుకొని ఇటీవల ఆమోదింపబడిన ఎన్నికల సవరణ చట్టం చెల్లుబడిపై తన వాదనను వినిపించవలసిందిగా శ్రీ రాజ్‌నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్‌ను కోరింది.

శ్రీమతి గాంధి తరపు న్యాయవాది శ్రీ ఎ.కె. సేన్ తన వాదనను ప్రారంభిస్తూ శ్రీ రాజ్‌నారాయణ్ దాఖలు చేసిన అప్పీలు చరిత్రను వివరించారు. శ్రీమతి గాంధి ఎన్నికను అలహాబాద్ హైకోర్టు రద్దు చేసిందని, దానికి రెండు కారణాలను పేర్కొనడం జరిగిందని అన్నారు.

శ్రీ యశ్‌పాల్ కపూర్ ప్రభుత్వఉద్యోగంలో ఉండగానే శ్రీమతి ఇందిరా గాంధి ఆయన సేవలను ఎన్నికల విషయంలో వినియోగించుకొనడం. శ్రీమతి గాంధి ఎన్నికల సభలకు యు.పి. ప్రభుత్వోద్యోగులు వేదికలను నిర్మించడం, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ చర్యలు ప్రజాప్రాతినిధ్య చట్టం నిర్వచనం ప్రకారం అవినీతికర పద్ధతులుగా నిర్ణయించి అలహాబాద్ హైకోర్టు ఈఎన్నికను రద్దు చేయడం జరిగిందని శ్రీ సేన్ వివరించారు.

అయితే ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని గత కాలబద్ధంగా ఈ రెండు అంశాలకు సవరణ చట్టం వర్తింపజేయడం జరిగిందని ఆయన వివరించారు.

అభ్యర్థిగా ప్రకటించుకున్న సమయం నుంచి ప్రజాప్రాతినిధ్య చట్టం న

ఆదివారం అనుబంధం

తరతరాలుగా ఖ్యాతికెక్కిన హస్తకళ

కొయ్యబొమ్మల తయారీలో కొండపల్లి విశిష్టత



మేనా — ఏనుగు అంబారీలు

శ్రీ ఐ. వెంకట్రావు

ఆ వీధిలో వరుసగావున్న నాలుగైదు పెంకుటిళ్ళలో అదీ ఒకటి. పేదతనానికి ప్రతిరూపంగా వున్న ఆ ఇంటి వసారాలో నేలమీద ముడుచుకు కూర్చుని తలలు వంచుకొని ఏకాగ్రతలో ఇద్దరు యువకులు ఏనిలో నిమగ్నులై వున్నారు. ఒకరి చేతిలో ఆకురాయి. అతను వీరబ్రహ్మచారి. అతని ప్రక్కనే సహాయకుడు. అతని చేతిలో రంగులువేసే కుంచె.

ఒకవైపు ముక్కలుగా కోసిన కొయ్య ముక్కలు, రంపం వంటి పరికరాలు. మరొక ప్రక్క రంగులతో అందం నింపుకున్న పక్షులు, దేవతల బొమ్మలు బారులు తీరి నిలబడి వున్నాయి.

కొయ్యబొమ్మలకు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కొండపల్లిలో, బొమ్మల తయారీని వృత్తిగా పెట్టుకుని జీవిస్తున్న దాదాపు 40 మంది కళాకారులలో వీరబ్రహ్మచారి ఒకరు. కొండపల్లి బొమ్మలకు మూడు వందల ఏళ్ళకు పైబడిన చరిత్ర వున్నది. ఖ్యాతి వున్నది. కొండపల్లికి అయిదు వందల ఏళ్ళకు పైబడిన చరిత్ర వున్నది.

కొండపల్లికి యాత్రికులను ఆకర్షించే ప్రధానంగా విజ్ఞా, బొమ్మలు, కృష్ణా నదితీరానికి అయిదు మైళ్ళ దూరంలో, విజయవాడ పట్టణానికి పది మైళ్ళ పైబడి వున్న కొండపల్లి గ్రామం గుబురుగా పెరిగిన అడవిలో ఎత్తయిన కొండల నీడలో వున్నది. ఒకవైపు పూరిగా కొండల వరుసలతో, మరొక వైపు వంట పొలాలతోను అందమైన పరిసరాలతో కనిపించే కొండపల్లి గ్రామం కొత్త వారికి అందంగా కనిపించకపోయినా, ఆ గ్రామంలో తయారయ్యే అందమైన బొమ్మలవల్ల ఆకర్షిస్తుంది.



ఏనుగు అంబారి

కొండపల్లి కొండపై 14 వ శతాబ్దంలో వేమారెడ్డి నిర్మించిన కోట, ఆ తర్వాత గజపతులు, శ్రీకృష్ణదేవరాయలు, మహమ్మదీయుల పాలనలో అది పొందిన మార్పులు, ఇప్పటి దాని శిథిలాలు మనలను విశేషంగా ఆకర్షిస్తాయి.

కొండపల్లి బొమ్మలుగా ప్రసిద్ధిచెందిన ఈ బొమ్మలను తయారుచేసే ఆర్య క్షత్రియ కుటుంబాలు 17 వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని ఉదయపూరు, జైపూరు ప్రాంతాలనుంచి వచ్చాయని చెబుతారు.



నెమళ్లు

ఆదిలో ఆర్య క్షత్రియ కుటుంబాలకే పరిమితమైన ఈ కళ ఇప్పుడు అన్ని కులాల వారు అలవరచుకున్నారు. అఖిలభారత చేతి వృత్తుల బోర్డు కొండపల్లిలో మూడు దఫాలుగా ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంవల్ల ఇది సంభవించింది. ప్రతి కుటుంబంలో పిల్లలతోసహా ప్రతిఒక్కరు బొమ్మల తయారీలో ఏదో ఒక భాగం నిర్వహిస్తారు. మగవారు బొమ్మలు చేస్తే, కొన్ని కుటుంబాలలో పిల్లలు, స్త్రీలు వాటికి రంగులు వేస్తారు.

తయారుచేసే పద్ధతి

కొండపల్లిలో ఈ బొమ్మల పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం ఇక్కడి అడవులలో లభించే తెల్లపొణుకు కర్ర. ఈ కర్ర కొండపల్లి అడవులలో విస్తారంగా లభిస్తుంది.

తెల్లపొణుకు కర్రలను మూడు పలకల ముక్కలుగా కాచలసినసైజులో బొమ్మను మొత్తని రంపపుపొట్టును, చింతబంద నను కలిపి మక్కు తయారు చేస్తారు. దీనితో తలపాగాలు, కిరీటాలు కావలసిన రీతిలో అమర్చుకోవచ్చు. అనంతరం రంగులు వేయడానికి వీలుగా నున్నగా పూస్తారు. దాని మీద వాటర్ కలర్స్‌తో పెయింట్ వేస్తారు. మెరుపు రావడానికి రంగులమీద వార్నిష్ పూస్తారు.

కొండపల్లి బొమ్మలలో దశావతారాలు, ఏనుగు అంబారీలవంటి బొమ్మలు బాగా ప్రసిద్ధి పొందాయి. ప్రజల ఆదరణను పొందాయి. వీరు తయారుచేసే బొమ్మలలో నెమళ్ళు, కోడిపుంజులు వంటి వివిధ రకాల పక్షులు, పులులు, గుర్రాలవంటి వివిధ రకాల జంతువులు, సీతావలం, మామిడివంటి పండ్లు, లక్ష్మి, సరస్వతి వంటి దేవతా విగ్రహాలు రూపాయిన్నర నుంచి మూడు వందల రూపాయిలవరకు ఖరీదైన బొమ్మలు వుంటాయి.

సహకార సంఘం

ఒక కట్టుబాటులేక ఎవరికివారు వృత్తి చేసుకుంటూ కుటుంబ పరిశ్రమగావున్న ఈ బొమ్మల పరిశ్రమ 1930 ప్రాంతాలలో తీవ్రమైన సంక్షోభంలో పడినపుడు ఏరికి ఆర్థిక సహాయం సమకూర్చేందుకు బొమ్మలకు నికరమైన మార్కెటింగ్ సౌకర్యం ఏర్పరచడానికి కొండపల్లి బొమ్మల వనితారల సహకార క్రయ. విక్రయ సంఘం అనే పేరిట 1936 లో ఒక సంస్థ ఏర్పడింది. కీ. శే. శులు అయ్యదేవర కాళేశ్వరరావు, కాశీనాథుని నాగేశ్వరరావు వంతులు ఈ సంఘం ఏర్పడడానికి అప్పుడు కృషిచేశారు. 1965 తర్వాత ఈ సంఘానికి సొంత భవనం ఏర్పడింది.

ఈ సంఘంలో ఇటీవలివరకు కొండపల్లిలోని బొమ్మల తయారీ వృత్తిగా పెట్టుకున్న వారందరు సభ్యులుగా వుండేవారు. ఈ సంస్థ పనివారలు తయారుచేసిన బొమ్మలను కొనుగోలు చేసి, దేశవ్యాపంగా చేతి వస్తువులను విక్రయించే వివిధ సంస్థలకు, వ్యక్తులకు విక్రయిస్తుంది.

స్వదేశీ అవసరాలకేకాక, విదేశాలకు ఎగుమతి చేసేందుకు న్యూఢిల్లీ, మద్రాసులలోని చేతివస్తువుల ఎగుమతిసంస్థకు, మద్రాసులోని విక్టోరియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌కు, న్యూఢిల్లీలోని హంస ఏజన్సీస్‌కు ఈ సంఘం బొమ్మలు విక్రయిస్తుంది.

ఈ సంఘం 1957-58 ప్రాంతంలో పదివేల బొమ్మలు కొనుగోలుచేయగా, 1973-74 లో 63 వేల రూపాయల బొమ్మలు తన సభ్యుల దగ్గర కొనుగోలు చేసింది. 74 వేల రూపాయల విలువగల బొమ్మలను 1973-74 లో విక్రయించింది. సభ్యులపద్ద ఈ సంఘం కమిషన్ తీసుకుంటుంది.

ఒడుదుడుకులు

రెండు, మూడేళ్ళవరకు లాభం ఆర్జించిన ఈ సంఘం ఇటీవల కొంత ఒడిదుడుకులలో పడింది. బొమ్మలకు కొనుగోలు జరిగిన వెంటనే డబ్బు చెల్లింపు జరగడం లేదనే కారణంలోను, పరికొన్ని ఆరోపణలలోను కొందరు సంఘం నుంచి తప్పుకున్నారు. తరం మారడంతో పరిస్థితులు మారిపోయాయని ఒక వృద్ధ సభ్యుడు వ్యాఖ్యానించాడు. 1974-75 లో బొమ్మల విక్రయం 50 వేలకు తగ్గిపోయింది. ఈ సంవత్సరం ఇంకా తగ్గిపోవచ్చునని సభ్యులు పేర్కొన్నారు.

సంఘం అధ్యక్షుడు, 1936 నుంచి ఇటీవల వరకు కార్యదర్శిగా పనిచేసిన శ్రీ బుద్ధిరాజు లక్ష్మీ హనుమంతరావు, యువకుడైన కార్యదర్శి శ్రీ డి. వి. రమణమూర్తి సంఘం ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు. ధనాభావం వల్ల సభ్యులకు వెంటనే డబ్బు చెల్లించలేకపోవడం జరుగుతున్నదని అంగీకరించారు. భాణాదులవద్ద పెద్ద మొత్తాలు బకాయిపడిపోవడం, అప్పులు తీసుకున్న సభ్యులు పెద్ద మొత్తాలు తిరిగి చెల్లించకపోవడం వల్ల వర్కింగ్ కాపిటల్ లేకుండా పోయిందని వారు అన్నారు.

ప్రోత్సాహం ఆవశ్యకత

సంఘానికి కనీసం పదివేల రూపాయలు అయినా సమకూర్చుకుని, ఎప్పటికప్పుడు డబ్బు చెల్లించేందుకు ఇప్పుడు ప్రయత్నం జరుగుతున్నదని, సిండికేట్ బ్యాంకు అప్పుకోసం దరఖాస్తు పెట్టడం జరిగిందని వారు తెలియజేశారు. సంఘం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, సభ్యులలో వచ్చిన అభిప్రాయ భేదాలను తొలగించడానికి కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. సంతానం ఇటీవల కొండపల్లి వెళ్ళి, స్వయంగా పరిశీలన జరిపారు. కలెక్టరు కృషి కారణంగా విడిపోయి స్వయంగా వ్యాపారం చేసుకుంటున్న కొందరు కళాకారులు తిరిగి సంఘంలో చేరారు. మరి కొందరు మాత్రం ఇంకా విడిగానే వుంటున్నారు. అయినప్పటికీ బ్యాంక్ ఋణాలు లభించినప్పుడు సంఘం వెనుకటివలె తన కార్యక్రమాలు సక్రమంగా నిర్వర్తించగలదని, అందరు మళ్ళీ సంఘంలో చేరి ఐక్యంగా వుండగలరన్న ఆశాభావాన్ని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వ్యక్తంచేశారు.



సీతా రామ లక్ష్మణులు, ఆంజనేయుడు

— ఫొటోలు : కె. అహోబలరావు.



ఒక బొమ్మకు రంగులు దిద్దుతున్న కళాకారుడు

బొమ్మలు తయారుచేసేవారు ఎవరిని పలకరించినా వారిలో నిరాశ కనిపించదు. బొమ్మలు తయారుచేస్తే నిల్వవుండిపోవడమనేది జరగదని, ఎప్పుడూ గిరాకీ వుంటూనేవున్నదని వారుచెప్పారు. అయితే వారు ఎదుర్కొనే ప్రధాన సమస్య ఒక్కటే. పెట్టుబడి, తనకు రెండువేల రూపాయలు అప్పుగా లభిస్తే తాను ఎట్టి ఇబ్బంది లేకుండా పూర్తికాలం బొమ్మల తయారీకి వినియోగించగలనని, కుటీర పరిశ్రమగా దీనిని మలచడానికి కృషిచేస్తున్నానని జి. వెంకటేశ్వరరావు అన్నారు. స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద కళాకారులకు ఇలాంటి ఆర్థిక సహాయం

(మిగతా 6 వ పేజీలో)

పశ్చిమగోదావరి జిల్లాలో

మగవారినిమించి, మగువలు సాధిస్తున్న సంఘ సంక్షేమ కార్యక్రమాలు

భారతదేశంలో వేదకాలంలో మహిళలకు ఇంటా, బయటా ఉత్కృష్టమైన స్థానం వుండేది. వివిధ రంగాలలో స్త్రీలు పురుషులతో సమాన హక్కులను అనుభవించారు. కొన్ని చారిత్రిక కారణాలవల్ల స్త్రీలు తమ హక్కులను కోల్పోవడం జరిగింది. బాల్యవివాహాలు, సతీ సహగమనం, కట్నాల పద్ధతులు స్త్రీకి అధోగతిని కల్పించాయి. సంఘ సంస్కర్తలు రామమోహన్‌రాయ్‌వంటివారు స్త్రీ జనోద్ధరణ ఉద్యమానికి శ్రీకారంచుట్టారు.

గాంధీజీ స్వాతంత్ర్య రథ సారథ్యాన్ని స్వీకరించిన తర్వాత స్త్రీ జనోద్ధరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనడం జరిగింది. గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకొని స్త్రీలు స్వాతంత్ర్య ఉద్యమంలో, సాంఘిక, రాజకీయ రంగాలలో ఉత్సాహంగా పాల్గొని ఉదాత్తరీతిగా సేవచేయగలిగారు.

స్వాతంత్ర్య ధనోదయమైన తర్వాత మహిళలకు పురుషులతోపాటు సమాన ప్రతిపత్తిని ప్రభుత్వం కల్పించింది. కార్యాలయాలలో, రాజకీయాలలో, కర్మాగారాలలో ఎంతోమంది స్త్రీలు పనిచేస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు వృత్తివ్యాపకాలు

శ్రీ సిద్ధాని నాగభూషణం

కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గ్రామాలలో మహిళామండలుల ఏర్పాటుకుఎక్కువగా ప్రోత్సహించింది. ఆ కారణంగా గ్రామీణ ప్రాంత మహిళలు ముందుకు వచ్చి మహిళామండలులలో చేరి ప్రయోజనం పొందుతున్నారు. పోడూరు సమితిలోని మహిళలు కూడా ముందుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలలో ఉత్సాహంగా పనిచేస్తూవున్నారు.

స్త్రీలలో నూటికి 44 మందిని అక్షరాస్యులను చేసి ఆదర్శవంతమైన ప్రగతిని సాధించి దేశం మొత్తంమీద ప్రప్రథమ జిల్లాగా నిలచిన పశ్చిమగోదావరి జిల్లాలోని పోడూరు పంచాయతీ సమితి సర్వాంగసుందరం తాలూకాలోనిది. 1971 సంవత్సరం లెక్కలప్రకారం 1,65,431 మంది జనాభా అయితే, పురుషులు 94,025 మంది. స్త్రీలు 71,406 మంది. స్త్రీలలో 26,266 మంది కార్మికులు. 4,335మందివ్యవసాయదారులు, 17,591 మంది వ్యవసాయకూలీలు. స్త్రీలలో 15,584 మంది నిరక్షరాస్యులు. ఈ పోడూరు సమితిలో 49 గ్రామాలు, 50 గ్రామ పంచాయతీలుగా ఏర్పడినాయి. 1964 సంవత్సరంలో పోడూరు సమితిగా రూపొందడానికి పూర్వం ఈ సమితి ప్రాంతం పాలకొల్లు, ఆవంట సమితులుగా వుండేది. ఈ సమితి మహిళా మండలులను స్థాపించి,వాటిద్వారా విద్య, ఆర్థిక,సాంఘిక కార్యక్రమాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనేటట్లు కృషిచేసింది.

పోడూరు సమితి ప్రాంతంలో ప్రప్రథమంగా స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ వరకాల రమణారావు ప్రోత్సాహంతో కవిటం గ్రామంలో 1959 సంవత్సరంలో మహిళామండలి ప్రారంభింపబడింది.

మహిళా మండలులు ప్రారంభించిన తొలిరోజులలో వయోజన విద్యాకేంద్రాలు



ఏర్పాటుచేసి 150 మందిని విద్యావంతులను చేయడం జరిగింది. విద్యావంతులు అయిన తర్వాత వారి విజ్ఞానాన్ని పెంపొందించడానికిగాను 15 మహిళా మండలులు 15 గ్రంథాలయాలను ప్రారంభించుకొన్నాయి. ఈనాడుకవిటం మహిళామండలి నిర్వహించే గ్రంథాలయంలో రెండు వేలకుపైగా పుస్తకాలు వున్నాయి.

పోడూరు సమితి ప్రాంతంలో మహిళా మండలులు 211 మంది అనాథ స్త్రీలను రాజమండ్రి, కన్నాపురం, హైదరాబాద్ అనాథ శరణాలయాలకు పంపించి వారికి జీవనభృతిని కల్పించాయి. 82 మంది బాలబాలికలను తణుకు,నూజివీడుబాలసదనాలకుపంపించి సుశిక్షితులైన పౌరులుగా రూపొందడానికి దోహదం చేశాయి.

పండితవిల్లూరు మహిళామండలి సభ్యురాండ్రు నిధులకై కోతలకు వెళ్ళినప్పటి దృశ్యం

దుస్తుల తయారీ కేంద్రం

పోడూరు పంచాయతీ సమితి ప్రతి ఏడు దుస్తుల తయారీ, పేన శిక్షణా కేంద్రాలను నెలకొల్పి మహిళలకు కుట్టుపనులు, అల్లిక పనులలో ఏడాదిపాటు శిక్షణ ఇప్పిస్తున్నది. 12 గ్రామాలలో 12 కేంద్రాలు నిర్వహించి ఇప్పటివరకు ఈ కేంద్రాన్ని నిర్వహించి 348 మందికి కుట్టు పనులలో శిక్షణ ఇప్పించింది. ప్రభుత్వం నిర్వహించినకుట్టుపనుల పరీక్షలలో నూటికి 70 శాతం వరకు ఉత్తీర్ణులైనారు. రెండు వందలమంది కుట్టుయంత్రాలుకొనుక్కొని వృత్తిని చేపట్టి జీవనయాత్ర సాగిస్తున్నారు. 32 మంది కుట్టు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. మహిళా మండలులు నిర్వహించిన ఏడు అంబర్ చరఖా కేంద్రాలలో మూడు వందలమంది మహిళలు శిక్షణపొంది, రోజూ రెండు రూపాయలనుంచి రెండున్నర రూపాయల వరకు ఆదాయాన్ని సంపాదించుకున్నారు. ప్రస్తుతం పండిత విల్లూరు మండలి ఏర్పాటుచేసిన యంత్రాలతో నడిచే అంబరు చరఖాలు నడపడంలో 35 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారు.

బలవర్ధక ఆహార పథకం

మహిళామండలులు ఆదర్శవంతంగా పనిచేస్తూ ప్రజా విరాళాలు సేకరించగలిగే ప్రదేశాలలో బలవర్ధక ఆహార పథకాన్ని ప్రభుత్వం అమలుపరుస్తుంది. గ్రామీణ

(మిగతా 6 వ పేజీలో)

పోడూరులో మహిళలు కుట్టుపని నేర్చుకుంటున్న దృశ్యం

మానవ జీవితగతి నిర్ణయంలో "బుద్ధి" నిర్వహించే కీలకమైనపాత్ర

(క్రిందటి ఆదివారం తరువాయి)

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవ నాగరికత, బుద్ధివికాసం ప్రపంచమంతటా ఏక కాలంలో జరుగలేదన్నది అందరికీ తెలిసిన విషయమే. అదనపు ఆహారోత్పత్తి, ఇతర వృత్తులద్వారా సంపద సృష్టి కావటం, వర్గ విభజన ముందుగా జరిగినచోట ముందుగానాగరికతలు వెలిశాయి.అయితే, ఈ నాగరికతలకు పునాది సామాజిక దోపిడీ కావడం జరిగింది. అల్పసంఖ్యాకులు సంపదతోపాటు భాషా సాహిత్యాలనూ, విజ్ఞానాన్ని నిర్బంధంలో వుంచి, వాటి సామాజిక స్వభావానికి అంతరాయం కలిగించారు. అందుచేత, ఆ దేశాలలో కన్న, వాటి ప్రభావానికి గురి అయిన దేశాలలో నాగరికత ముందడుగు వేసింది. అలా కాకుండా ముందు నాగరికత సాధించిన దేశాలలో స్వేచ్ఛ బుద్ధి వికాసానికి అవకాశం కలిగించి, సామాజిక దోపిడీ లేకుండా చేసిన పక్షంలో ఆ దేశాలే కాలక్రమాన పురోగమించేవి. సంపదను సృష్టించడంలో ముందుండిన బ్రిటన్, అమెరికా, జర్మనీ ఫ్రాన్స్‌లలో కాక సామాజిక విప్లవం రష్యా, చైనా, ఇంకా అయిగుదేశాలైన క్యూబా, వియత్నాం దేశాలతో రావటాన్ని బట్టి ఈ విషయం మరింత స్పష్టమవుతుంది. ఎవరో చెప్పినట్టు, అమెరికాలో సోషలిజం ఏర్పాటుచెయ్యటానికి విప్లవకరమైన మార్పులు ఏమీ అవసరంలేదు. అందుకు అడ్డంగా వున్నది సామాజిక దోపిడీ ఒకటే.

మనదేశంలో ఉత్పత్తి కారకులను హీనకులంలో చేర్చి, వారికి విజ్ఞానం అందకుండా చెయ్యటమేగాక, తలతోకా లేని పురాణాల ద్వారానూ, చచ్చు వేదాంతం ద్వారానూ, వారి సనాతన చారాలను భద్రంగా కాపాడి, మూఢ విశ్వాసాలను బలపరచడం ద్వారాను దేశాన్ని ఈస్థితిలో వుంచడం జరిగింది. నాలుగైదువేల ఏళ్ళనాటి సింధు నాగరికతకు చెందిన పనితనం సమకాలిక ప్రపంచంలో ఎక్కడా లేదట. ఆ తర్వాత మౌర్యుల కాలంలో వుండిన పాటలీపుత్రంలాంటి నగరం కొన్ని దశాబ్దాల తరువాతకూడా ప్రపంచంలో ఎక్కడా లేదట.

చెప్పవచ్చిందేమంటే, బుద్ధి వికాసం పరిణామ నియమాలకు బద్ధమైనదికాదు. దాన్ని వెనక్కి మళ్ళించవచ్చు. సింధు నాగరికత అంతమైనాక, సింధునగరాలు నాశనమైనాక, అంతకన్నా హీనమైన నాగరికత అక్కడ ఏర్పింది, తిరిగి నగరాలనేవి గంగా భూఖండంలో ఏర్పడడానికి ఎన్ని వందల ఏళ్ళు పట్టిందో భౌతిక పరిణామానికి, బుద్ధిపరిణామానికి ఎలాంటి పోలికా కనబడదు.

అభివృద్ధికరమైన "మ్యుటేషన్" కొద్ది వేల సంఖ్యగల సమాజంలో వ్యాప్తం కావాలన్నా అనేక వందల తరాలు పట్టుతుంది. నాగరికతఅంతకన్నా, చాలా శీఘ్రంగా వ్యాప్తికాగలదు. కనకనే ఒక దేశంనుంచి 'నేర్చుకున్న' దేశాలు ఆ దేశాలకన్న పురోగమించడం. చరిత్రలో సాధ్యమైనది.

సామాజిక పురోగమనంలో కూడా పరమ దశ బుద్ధికే సంబంధించివుంటుంది. రాజకీయ విప్లవాలు కొద్దిసేపట్లో పూర్తి కావచ్చు, కాని, సాంస్కృతిక విప్లవాలు అవసరం చాలా దశాబ్దాలూ, శతాబ్దాలూ అలాగే వుండిపోతుంది. ఎందుకంటే సామాజిక దోపిడిని వదిలించుకోవటం చాలా కష్టం. రాతియుగంనాటి బుద్ధులు తిరిగి సంపాదించటం అంతకన్న చాలా తేలిక. ఎక్కడం కష్టం, కిందపడటం తేలిక. రాజకీయ విప్లవం అల్పసంఖ్యాకుల కృషితో సాధ్యమవుతుంది. బుద్ధి వికాసం ప్రజలందరిలోను తీసుకురావటం అపారక్రమంలో కూడినపని.

బుద్ధి ఒక ప్రత్యేకమైన "కొలత" ?

బుద్ధి అన్నది ప్రాదేశికంగాని, కాలనియమితం కాదని పైఅంశాలు రుజువు చేస్తాయనుకుంటాను. కాని, బుద్ధి జగత్తులోనే ఒక శాశ్వతమైన అంతర్భాగం అనడానికి ఆధారం ఏమిటి? ఇది శాస్త్రీయంగా నిరూపించడం నాకు సాధ్యంకాదు. కొన్ని ప్రతిపాదనలు మాత్రం చెయ్యగలను.

బుద్ధికి సంబంధించిన ప్రయోగాలు ప్రాదేశిక ప్రయోగాలలాగా వుంటే విఫలమవుతున్నాయి. మెదడుకు సంబంధించిన ప్రయోగాలమాట చేడు. "ప్రాడిజీలు"ఎలా అద్భుతమైన మానసిక శక్తులు ప్రదర్శిస్తారో మనకు తెలియదనుకుంటున్నాను. వాళ్ళ మెదడు నిర్మాణంలో ఏదైనా ప్రత్యేకత వుండినా, వారి "జీన్"లలో ఏదైనా విశిష్టత వుండినా— వున్నట్టు నాకు తెలీదు— అది ముందుతరం వాళ్ళకోసం సంబంధించినట్టు కనబడదు. అందుకు కారణం ఏదైనా "మ్యుటేషన్" అయితే అది తరువాత తరానికి సంక్రమించినట్టు కనబడదు. అందుచేత "ప్రాడిజీలు" అనబడే వాళ్ళు బుద్ధి 'కొలతలు' అకస్మాత్తుగా పరిణామం సాధించినవాళ్ళనేను అనుకుంటున్నాను.

"ఇన్‌స్పిరేషన్". "ఇంట్యూషన్"

(మిగతా 7 వ పేజీలో)



దశావతారాలు

"గుణవంతుడు"లో శోభన్‌బాబు, ప్రభాకరరెడ్డి

చిత్రసమీక్ష: దేవుడే దిగివస్తే

"దేవుడు దిగివస్తే? దేవుడు ఎలా దిగివస్తాడు? ఒకవేళ దిగివస్తే? — అందువల్లనే, ఒక కవి అన్నాడు— "దేవుడే దిగివస్తే నింపెట్టి అడుగుతాను" అని.

కాఫీహోటలులో కూలివనిచేసే కోటయ్యకు ఒకానొక శుభముహూర్తాన సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ సాక్షాత్కరించి, "నీకేమి కావాలో కోరుకో" మన లేదుకాని, అతడు తన హుండీలోనే వేసిన డబ్బును తిరిగి తీసుకున్నందున, దాన్ని తిరిగి యిచ్చి వేయమన్నాడు. అడపాదడపా తన దాకీ వసూలు చేసుకొనడానికి వచ్చే కృష్ణయ్యను కోటయ్య తన కనికరా అనేక ప్రశ్నలు వేశాడు. అవి జనం చాలా మందిలో నలుగుతున్న ప్రశ్నలు: కృష్ణ పరమాత్మ కనిపిస్తే విలవెట్టి అడుగుదామనుకున్న ప్రశ్నలు. ఆ ప్రశ్నలలో 'రీజన్' వుంది. 'రియలిజం' వుంది. అందువల్లనే, కృష్ణయ్య కూడా సరిగా జవాబు చెప్పలేక మధ్య మధ్య తరుముకోవలసి వచ్చింది.

అయితే, దేవుడితో సంవాదంలో డబ్బే అన్నింటి కంటె ఎక్కువ అని డబాయించిన కోటయ్యకు కావలసినంత డబ్బు వచ్చినప్పుడు కొంచెం కూడా మనశ్శాంతి లేకుండా పోయింది. తాను దారిద్ర్యంలో వుండగా, ఎన్నో అంతస్తులు ఎక్కించాలనుకున్న పిల్లలు చాలా అంతస్తులు దిగజారిపోయారు. పెద్ద కొడుకు భార్యా విధేయుడు; రెండవ కొడుకు మద్యపానలోలుడు. జాదరి! ఏకైక కుమార్తె పెళ్ళి కాక పూర్వమే పిల్లను కనడానికి సిద్ధమైనది. నమ్మినవాడు సొమ్ముకోసం నమ్మకద్రోహం చేయతలపెట్టాడు.

కాసు అంటె విసుగెత్తి, విరక్తి చెందిన కోటయ్యకబ్బులనే అన్నీవున్నాయనుకోవటం పొరపాటని తెలుసుకుని తెంపలేసుకుంటాడు.

రసవత్తరమైన ఈ కథ — భువి వాసుల ఇతివృత్తాన్ని దర్శకుడు ఛాసరి నారాయణరావు తన వసంధెన, వదునైన హాస్య సంభాషణలతో, మధ్య మధ్య రాజకీయ, సాంఘిక పరిస్థితులపై చురకలతో, విరుపుతో సర్వజనరంజకంగా నిర్మించాడు. ముఖ్యంగా కోటయ్య సంభాషణలు, కోటయ్యగా నటించిన సత్యనారాయణ నటన ఈ చిత్రానికి ప్రాణాలు. కృష్ణుడుగా రామకృష్ణ ఆ పాత్రలో ముందుముందు మరింత రాణించగలనని నిరూపించుకున్నాడు.

ఇంకా అల్లు రామలింగయ్య, చంద్రమోహన్, దేవిక, సుజాత, జయప్రద, లక్ష్మీకాంత్ మొదలైనవారు చిత్రానికి పుష్టిని కూర్చారు.

కోటయ్యపాడే ఆఖరిపాట ప్రేక్షకులను ఆకర్షిస్తుంది.

ఒకవిధంగా నాస్తికులకు కావలసిన "రీజనింగ్" కూడా వున్నందువల్ల, వారితోసహా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకర్షించే ఈ చిత్ర నిర్మాతలు అల్లు అరవిందం, దాసరి సత్యనారాయణమూర్తి, సమర్పణ అల్లు రామలింగయ్య, విడుదల శ్రీవిలిమ్స్.

—తుర్లపాటి

చిత్రజ్యోతి

"మావూరి గంగ" చిత్ర నిర్మాతతో గోష్ఠి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 20— రాధికా ప్రొడక్షన్స్ నిర్మించిన "మావూరి గంగ" చిత్రం విడుదల సందర్భంగా నిర్మాత-సంగీత దర్శకుడు శ్రీ వై. రామచంద్రరావు గౌరవార్థం పూర్ణావిలింప్‌వారు ఇటీవల హోటల్ మనోరమలో సభ ఏర్పాటు చేశారు. శ్రీ రెంటాల గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

సహజత్వంతో, చక్కని సంగీతంతో చిత్రం తీసినందుకు నిర్మాతను అభినందిస్తూ పూర్ణావిలింప్ అధినేత శ్రీ జి. కామరాజు, శ్రీ కూచి గోపాలకృష్ణ, శ్రీ జయసూర్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ శిరిచెళ్ళ నరసింహారావు నిర్మాతను పరిచయంచేశారు.

శ్రీ రామచంద్రరావు ఉచితరీతిని కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ జి. విశ్వనాథ్ వందన సమర్పణ చేశారు.

రాణి బెర్ లాల్పరి

రాణి అనే పాప తన తల్లికోసం పడ్డ లోకాలను వెతుక్కుంటూ పోతుంది. ఇంద్రలోకంలో దేవతలలో ఆడుకొంటుంది. సాగర గర్భంలోని నాగరాణిని ఆడుగుతుంది. యమధర్మరాజు నుంచి వరాలు పొందుతుంది. చివరకు తల్లి నెలా కలుసుకొంది?

ఇది సుందరస్వప్న చిత్రం. బేబీ వాణి, ప్రేమ్‌నాథ్, ఫిరోజ్ ఖాన్, ఆశా పరేఖ్, రీనారాయ్, జితేంద్ర, పద్మఖన్నా, నీతాసింగ్, మహీపాల్, ఇంకా మరెందరో నటించిన ఈ చిత్రంలో నెందర్లా కథ, గెలివర్ కథ ఎంతో రమణీయంగా చిత్రింపబడ్డాయి. వసంతదేశాయ్ సంగీతం, జి. డి. మధు గుల్జార్ కథ, వి.డి. పురాజిక్ మాటలు, బాలకవి బైరాగిపాటలు వ్రాసిన ఈ భారీ చిత్రాన్ని శ్రీ తిరుమల ఎంటర్ ప్రైజెస్‌వారు త్వరలో విడుదల చేస్తున్నారు.



"వైకుంఠపాళి"లో కారద, రంగనాథ్, నాగభూషణం

రాష్ట్రంలో చిత్ర పరిశ్రమాభివృద్ధికి గట్టి పునాదులు పడుతున్నాయా?

హైదరాబాదు సినిమా లేఖ

విజయదశమినాడు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థకు అంకురార్పణ జరుగనున్నదన్న వార్తపట్ల పరిశ్రమలోనివారు, అభిమానులు తమ హర్షామోదాలను వ్యక్తంచేస్తున్నారు.

సంస్థను నెలకొల్పడంతోపాటు వాటి నిర్వహణకు తగిన వ్యక్తులను నియమించడంలో ప్రభుత్వం అభినివేశం చూపాలి. అప్పుడే స్థాపనోద్దేశాలు నెరవేరుతాయి. సత్ఫలితాలు వస్తాయి.

చిత్రపరిశ్రమతో సన్నిహిత సంబంధం వున్నవారిని, లోతుపాతులు తెలిసినవారిని, వ్యవహారదక్షులను, సాంకేతికానుభవం వున్నవారిని సంస్థలో నియమించవలసి వుంటుంది.

చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలన్న ప్రభుత్వం లక్ష్యానికి ఈ సంస్థ సాధనకావాలి. సత్ఫలితాలు ఇవ్వాలి.

వినోదంపన్నుద్వారా ప్రతి సంవత్సరం వసూలవుతున్న కోటి రూపాయలు సంస్థ మూలనిధికి కేటాయించడం తప్పనిసరి మొత్తమేమీకాదు.

సంస్థ కార్యక్రమాలు నిర్ణీత సమయాలలో అనుకున్న ఫలితాలు సాధించ గలిగేవిగా వుండాలి.

రాష్ట్రంలో భవిష్యత్తు పరిశ్రమాభివృద్ధికి రానున్న అయిదు సంవత్సరాల కాలంలోను చిత్ర నిర్మాతలు, తదితర సాంకేతిక నిపుణులు ఇక్కడ స్థిరపడిపోయే విధంగా పథకాలు వుండాలి.

హైదరాబాద్ నగరంలో శ్రీ సారథి స్టూడియోస్‌తో 1957 నుంచి సన్నిహిత సంబంధంవున్న శ్రీ సి.వి.వి.ఆర్. ప్రసాద్ ("రోజులు మారాయి" చిత్ర నిర్మాత) 1974 మే 18వ తేదీన రాష్ట్రంలో చిత్ర పరిశ్రమాభివృద్ధికై తీసుకోవలసిన చర్యలపై ఆరు సూచనలతో కూడిన సుదీర్ఘమైన వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సమర్పించారు.

శ్రీ ప్రసాద్ తమ పత్రంలో సూచించిన అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్లు ఇటీవల ఆర్థిక, సమాచార శాఖల మంత్రి చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

రెండు ఫ్లోర్స్‌తోకూడిన స్టూడియోస్‌ను నిర్మించడానికి ముందుకు వచ్చేవారికి 25 లక్షల రూపాయలు ఋణసహాయం అందచేయగలమని శ్రీ రంగారెడ్డి ప్రకటించారు.

స్టూడియోస్‌కు కావలసిన యంత్రసామగ్రి దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఆంక్షలు విధించింది. అందువల్ల, రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకుని స్టూడియో నిర్మిస్తే యంత్రసామగ్రి సులువుగా తెప్పించుకునే వీలు కలుగుతుంది.

ప్రయివేటు వ్యక్తులు స్టూడియో నిర్మించడానికి ముందుకు వచ్చినా, యంత్రసామగ్రి దిగుమతిలో యిబ్బందులు ఎదుర్కొనవలసి వుంటుందన్న విషయం ప్రభుత్వం గమనించాలి.

తెలుగు చిత్రాలు నిర్మిస్తున్నవారిలో అత్యధిక సంఖ్య నిర్మాతలు గత పదిసంవత్సరాల కాలంలో రాష్ట్రంలో చిత్రాలు నిర్మించి, సబ్సిడీ సౌకర్యం పొందే అవకాశం లేకుండా పోయినట్లు భావిస్తున్నారు.

ఈ స్టూడియో నిర్మాణంవల్ల వీరందరు ఇక్కడే చిత్రాలు నిర్మించే అవకాశం కలుగుతుంది.

మద్రాసులోని చిత్రపరిశ్రమకు పట్టుకొమ్మలుగా పేర్కొనబడుతున్న నిర్మాతలలో అత్యధిక సంఖ్యాకులు ఆర్థికంగా బలహీనవర్గాలవారు. వారందరు తక్కువ బడ్జెట్టు చిత్రాలు నిర్మించేవారు, వీరు సొంతగా గాని, నలుగురు కలిసిగాని స్టూడియోస్ నిర్మించే స్తోమత లేనివారు. ఇలాంటివారు రాష్ట్రానికి వచ్చి, చిత్రాలు నిర్మించడానికి వీలుగా, ప్రభుత్వంనిర్మించనున్న స్టూడియోస్ వుపయోగపడాలి.

చిత్ర పరిశ్రమనుంచి సేకరించిన వివరాల ప్రకారం 1973-74 సంవత్సరంలో దక్షిణ భారతంలో నిర్మించిన చిత్రాల సంఖ్య 226. ఇందులో పది చిత్రాలు మాత్రం స్టూడియోస్ యజమానులు నిర్మించినవి. పరిశ్రమలో స్థిరపడిపోయి, పేరు ప్రఖ్యాతులు వున్నవి నిర్మాతలు నిర్మించిన చిత్రాలు 52. మిగతా 204 చిత్రాలను కొత్తవారికంగా పరిశ్రమలో ప్రథమ పర్యాయంగా ప్రవేశించినవారు తక్కువ బడ్జెట్టులో నిర్మించారు.

తక్కువ పెట్టుబడుల నిర్మాతలకు ఆర్థిక సహాయం చేసి, ప్రయివేటు వడ్డీ వ్యాపారుల బెడదనుంచి ఆదుకోవాలని వచ్చిన సూచనను అనుసరించి, "భారత జలనచిత్ర ఆర్థిక సహాయం సంస్థ" ఒక పథకంలో సహాయం చేయవచ్చునని శ్రీ విడతల రంగారెడ్డి చేసిన ప్రకటన గమనార్హం.

సంస్థ ఆధ్వర్యాన నటీనటులకు, నిర్మాతలకు, సాంకేతిక నిపుణులకు, కార్మికులకు వసతి సౌకర్యం కలిగించడానికి ఒక "గృహవాటిక" నిర్మించవలసిన అవసరం వుంది.

బ్రహ్మానంద చిత్రపురి

బ్రహ్మానంద చిత్రపురిలో స్టూడియోస్ నిర్మించాలన్న ప్రతిపాదన విధానంలో మార్పులేనట్లు అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

దాదాపు 200 ఎకరాల విస్తీర్ణంగల చిత్రపురిలో ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలు వెచ్చించి, విద్యుత్, నీటి సరఫరా సౌకర్యం కల్పించింది.

శ్రీయుతులు ఎన్. టి. రామారావు, ఎల్. వి. ప్రసాద్ అక్కడ స్టూడియో నిర్మించడానికి స్థలం కూడా తీసుకున్నారు.

చిత్రపురి నగరానికి దూరంగా వున్నదని, కొన్ని అసౌకర్యాలు వున్నాయని చిత్రపరిశ్రమలోనివారు భావిస్తున్నారు.

—స్వామి

"భారతంలో ఒక అమ్మాయి"లో ప్రభాకరరెడ్డి, రాజసులోచన పాల్గొన్న ఒక సన్నివేశం

కొండపల్లి విశిష్టత

(6వ పేజీ తరువాయి)

సమకూర్చే విషయం అధికారులు పరిశీలించవలసిందే.

గర్వకారణం

రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమైన కళారూపాలలో ఒకటైన కొండపల్లి బొమ్మల పరిశ్రమ పెరిగిదానికి స్వల్ప సంఖ్యలో వున్న వీరికి ఆర్థిక సహాయం సమకూర్చడానికి క్రమపద్ధతిలో దీనిని అభివృద్ధి చేయడానికి అధికారులు శ్రద్ధ తీసుకోవాలి. అదేవిధంగా యాత్రికులు పెద్దసంఖ్యలో ఇక్కడకు ఆకర్షింపబడడానికి వీలుగా విశ్రాంతి సదుపాయాలు కాని, లోజనంవంటి సదుపాయాలుకాని ఏమీలేవు. కొండమీదకు సరైన రోడ్డు లేదు. విశ్రాంతి అభివృద్ధిచేసి, ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లయితే యాత్రికుల సంఖ్య పెరగడం, బొమ్మల పరిశ్రమపట్ల పరింతగా ఆదరణ పెరగడం జరుగుతుంది. విదేశీయులతోసహా విలాసయాత్రికులకు ప్రధాన విహారస్థలంగా కొండపల్లి మార్పుచెందుతుంది.

"పుణ్యంకొద్దీ పురుషుడు"లో జయంతి

మహిళా మహోదయం

(6వ పేజీ తరువాయి)

ప్రజలకు బలవర్ధక ఆహార పథకం ప్రయోజనాలను వివరించడమే ఈ పథకం ముఖ్యలక్ష్యం. 1971 సంవత్సరంలో పండితవిల్లూరు, చినమల్లం, కదుగోడమిల్లి, వల్లూరు, నడుపూడి, అవంట, వేమవరం, సెసుపుంచిలి, గుమ్ములూరు, కవిటం, లంకలకోడేరు గ్రామాలలో బలవర్ధక ఆహారపథకం అమలుపరచబడింది. తర్వాత అవంట, మినిమించిలిపాడు, జిన్నూరు, పోరూరు గ్రామాలకు కూడా విస్తృతపరచింది.

ఈ పథకంలో కూరగాయలు పండించడానికి కావలసిన గ్రామానికి ఎకరం స్థలాన్ని సేకరించి, కూరగాయలు పండించి ఈ పథకంవల్ల ప్రయోజనం పొందేవారికి పంపిణీచేసి ఇవ్వడం జరిగింది. ఒక్కొక్క గ్రామంలో 15 మంది గర్భిణీ స్త్రీలకు, 15 మంది బాలింతలకు, 30 మంది బాలబాలికలకు బలవర్ధక ఆహారం ఇవ్వబడుతున్నది.

బాల వాడీలు

రెండు సంవత్సరాలనుంచి ఆరు సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాల బాలికలకు పెద్దలపట్ల గౌరవభావం కలిగించడం, ఆట పాటలద్వారా విద్యనేర్పడం, వారికి మనోవికాసాన్ని కల్పించడానికి బాలవాడీలు ఉద్దేశించబడినాయి. మొదట్లో 17 గ్రామాలలో ఈ బాలవాడీలు నిర్వహించబడుతుండేవి. కాని, ప్రస్తుతం బలవర్ధక ఆహార పథకం అమలుపరచే 14 గ్రామాలలో నిర్వహించబడే బాలవాడీలలో 420 మంది బాలబాలికలు తీర్చిదిద్దబడుతున్నారు.

అవంట వేమవరం మహిళామండలి కుంకుమ, పసుపు కొట్టించి దేవాలయాలకు, ఇతరులకు విక్రయిస్తున్నది. కవిటం మహిళామండలి ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రారంభించి మహిళలకు ఉపాధి కల్పిస్తున్నది. అవంట మహిళామండలి ప్రయివేటుగా చదివిద్యార్థులు మెట్రికులేషన్ పరీక్షకు హాజరుకావడానికి విద్యాసౌకర్యం, భోజనం వసతి 25 మందికి కల్పిస్తున్నది.

సమావేశాలు ఏర్పాటుచేసుకొనడానికి, కార్యక్రమాలు అమలుపరచుకొనడానికి గాను మహిళామండలులు శాశ్వతభవనాలు నిర్మించుకొన్నాయి. 25 వేల రూపాయల ఖర్చుతో పండితవిల్లూరు మహిళా మండలి, 20 వేల రూపాయల ఖర్చుతో పోరూరు మహిళామండలి, 15 వేల రూపాయల ఖర్చుతో కవిటం మహిళామండలి, 20 వేల రూపాయల ఖర్చుతో జిన్నూరు మహిళా మండలి, 18 వేల రూపాయల ఖర్చుతో అవంట వేమవరం మహిళా మండలి, 15 వేల రూపాయల ఖర్చుతో చినమల్లం మహిళా మండలి, 16,275 రూపాయల ఖర్చుతో అవంట మహిళా మండలి, 15 వేల రూపాయల ఖర్చుతో కొడమంచిలి మహిళా మండలి, 25 వేల రూపాయల ఖర్చుతో వెంకటపురం మహిళా మండలి శాశ్వత భవనాలు నిర్మించుకొన్నాయి. ప్రస్తుతం కవిటం, చినమల్లం, పండిత విల్లూరు మహిళా మండలులు ఇంకొక అదనపు భవనాన్ని నిర్మించుకుంటున్నాయి. భవనాల నిర్మాణానికి ప్రజలు 98,825 రూపాయలు విరాళాలు అందచేస్తే గ్రామ పంచాయతీలు 11 వేల రూపాయలు, పోరూరు సమితి 38,450 రూపాయలు, జిల్లా కలెక్టర్ సంక్షేమ నిధినుంచి 27,500 రూపాయలు కేంద్ర సాంఘిక సంక్షేమమండలి 8,500 రూపాయలు విరాళాలు అందజేశాయి.

32 మహిళామండలులు 960 మందికి ఉపయోగపడేట్టు 32 కుట్టు కేంద్రాలను నిర్వహిస్తుంటే పోరూరు సమితి పది కేంద్రాలకు మాత్రం కుట్టు అధ్యాపకురాలకు జీతంలో సగం ఖర్చుభరిస్తున్నది.

ప్రభుత్వం, పోరూరు సమితి అందజేసిన సహాయ సహకారంతో పోరూరు సమితిలో మహిళా సంస్థలు నుండుతుగు చేస్తున్నాయి.

మన్నికలో ప్రజలకు ఇష్టమైన ఫ్రండ్స్, బి.యస్.సి, సి.యస్.సి ట్రాట్ బ్రాండ్ చెప్పులకు ఫ్రండ్స్ షూకంపెనీకి దయచేయండి.

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్తప్రయోగం, అంగము చిన్నదయి అవసర కాలమందు అసంతృప్తి, శుక్ల స్కలనం, నపుంసకత్వం, హార్నియా చర్మ వ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బద్ధ) మూత్ర వ్యాధులు అనే రేషన్ లేకుండ. రండి. డా॥ దేవరపోస్ట్: 551. మార్వాడి గుడివాడ, తెనాలి. ద్రాంచి: 9-డి. శివాజీస్ట్రీట్, చెన్నై-17.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

మా కాలాదాదులకు గొప్ప అవకాశము. 10-9-75న సరికొత్త డిజైన్లతో సరికొత్త మైకా సరుకు వచ్చివున్నది. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీస్ వద్ద, విజయవాడ-2.

కొబ్బరి మొక్కలు

3 సంవత్సరములలోపు పొట్టితాటి కొబ్బరి మొక్కలు అమ్మకమునకు వున్నవి. పంపువారు S.A.H. నర్సరీ ప్రో॥ డా॥ A. అన్నపూర్ణయ్య బావదేవరపల్లి, దివితాలూకా కృ॥జి. పిన్ 521126

ప్రకటన

బ్రాస్‌రాడ్స్ & పైపులు; హాండ్ స్ప్రేయర్స్ వగైరాలకు: బాక్స్ నెం. 1014 C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ-10కు వ్రాయండి.

కావలెను

3 సంవత్సరాలలో కాపుకు వచ్చు ఎత్తు పెరగని కొబ్బరి పిలకలకు ఆంధ్రప్రదేశ్ అంతటా కమిషన్ ఏజెంట్లు కావలయును. వివరములకు వెంటనే వ్రాయండి.

గుంటూరు జిల్లాకు డిస్ట్రిబ్యూటింగ్ ఏజెంటు: ఎ. సత్యన్నారాయణరెడ్డి, మెల్లంపూడి, నూతక్కి-522303, గుంటూరు జిల్లా. ఎ.పి.

జెమినీ నర్సరీ, మద్రాసు-95.

కావలెను

ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి (పగలు మరియు రాత్రి కళాశాల) గుంటూరు

లాలో టెక్చర్లు కావలెను.

అర్హతలు: లాలో 50% మార్కులతో I లేక II క్లాసు మాస్టర్స్ డిగ్రీ

ఈ ప్రకటన పడిన 10 రోజులలోగా ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికి కాపీతో పంపాలి. యు. జి. స్కేలు ననుసరించి జీతం వుంటుంది.

(సం) డా॥ యన్. ఇసాక్, ప్రిన్సిపాల్.

కోర్టు నోటీసు

శ్రీ గన్నవరం డి॥ మున్సిఫ్ కోర్టులో O. P. 7/75

పాలడుగు అన్నపూర్ణమ్మ—పిటిషనర్

మరియు

1. పాలడుగు వెంకటేశ్వరబాబు
2. పాలడుగు శివరామకృష్ణ—రెస్పాండెంట్లు

ఈ నెంబరులో పిటిషనరు పేర షెడ్యూలు దాఖలు మొత్తములు రాబట్టుకొనుటకు సర్టిఫికేట్టు ఇప్పించవలసినదిగా కోరుచూ పిటిషన్ దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తము తేదీ 4-10-75న వాయిదా వేసినారు. గాన ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల వాయిదా రోజు ఉదయం 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలియపర్చుకొనవలెను.

ఇట్లు,

ఎస్. ఎస్. యాదవరావు, పిటిషనర్ తరుపు అడ్వకేట్.

రెండవ పిలుపు

ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు

టెండర్ నోటీసు

Roc-G1-13874/75 Dt.16-9-75

ఏలూరు మునిసిపాలిటీలోని రావమండ్రరావుపేట పాడ్కులో పిల్లలు ఆడుకొనే వస్తువులు సప్లై చేసి స్థాపించుటకు శ్రీ మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు ఏలూరు మునిసిపాలిటీ ఏలూరు వారిచే ది. 10-10-75 సాయంత్రం గం. 4-00 ల వరకు సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు డిపాజిట్ — రు. 30-00

టెండరు షెడ్యూలు కొరకు అప్లై చేయు ఆఖరు తేదీ: 6-10-75

టెండరు షెడ్యూలు ఖరీదు రు. 5-20

ఇతర విషయములు కావలసినవారు శ్రీ మునిసిపల్ ఇంజనీరు వారి కార్యాలయములో పని చేయు దినములలో తెలుసుకొనగోరదగినవి.

సి. కృష్ణస్వామి, కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

రైతులకు సలహాలు

ఆంధ్రప్రదేశ్ నల్లరేవడి భూములలో పండించు బారను పొగాకు-నత్రజనిప్రాముఖ్యము

పొగాకు మొక్క సంస్కృతికరంగా ఎదుగుటకు సమతౌల్యం పోషక పదార్థములు అవసరం. కాని, అధిక దిగుబడినిచ్చి, నాణ్యత పెంపొందింది మొక్క భాగంగా పెరుగుటలో తన ప్రభావమును హెచ్చుగా తనపర్చే పోషక పదార్థము ఒక్క నత్రజని మాత్రమే!

చాలి చాలనంత నత్రజని:

మీ పంటకు తగినంత నత్రజని వేయనిదో, మొక్క సరిగా ఎదగక, తక్కువ దిగుబడి నిచ్చును. ఆకులు పూర్తిగా విప్పుకొనక పాలిపోయి తొందరగా పంటకు పచ్చును. అటువంటి తోట నుంచి దిగుబడైన క్యూరు చేసిన ఆకు, పాలిపోయి, జీవము లేక చదునుగా నుండి, పూర్తిగా పక్వమునకురాక, నాణ్యత తగ్గినదై యుండును.

హెచ్చు మోతాదులో నత్రజని:

పైన చెప్పిన విధముగా కాకుండా తోటకు నత్రజనిని అధికముగా వాడినచో, తోట పిచ్చగా పెరిగి, పలుచని మితిమీరిన పైబగల ఆకులతో మెదుడు ఆకు పచ్చ రంగులో నుండి వివిధముగాను క్యూరు చేయుటకు వీలు కాకుండా తయారగును. క్యూరింగులో ఈ ఆకు బ్రౌను రంగుగా మారి హెచ్చు 'గల్ల ఆకు' దిగుబడౌతుంది.

సరియైన మోతాదుగా ఎంత నత్రజని వేయవలసి ఉంటుంది?

మంచి నాణ్యత కలిగి, హెచ్చు దిగుబడికి నత్రజని సరినమానమైన మోతాదులో వాడాలన్నది బాలా ముఖ్యమైన విషయం.

ఈ నత్రజని యొక్క మోతాదు నిర్ణయించటం అనుకొన్నంత సులభం కాదు. ఇది పొగ మొక్క రకాన్నమసరించి, రైతు పొలాన్ని బట్టి పంట మార్పిడిపైని, భూమికి చేసిన సత్తువ, కృషి పద్ధతులు, ఆ సంవత్సరము పడిన వర్షము మొదలగు వానిపై ఆధారపడి ఉంటుంది.

అందువలన మీ పొలములోని మట్టి నమూనాలను పరిశోధనకు పంపి గతంలో మీ పొలంలో చేసిన పంటల చరిత్రను ప్రభుత్వ విస్తరణ శాఖకు గాని లేక ఐ.యల్.బి.డి. పరిశోధనా శాఖకు గాని తెలియపరచినచో, ఎంత మోతాదులో నత్రజని వాడాలో మీకు సలహా నివ్వగలదు.

ప్రతి రైతు తన ప్రతి పొలానికి సరియైన సలహా పొందలేని సమయంలో నల్ల రేవడి నేలలో హెక్టారుకు 20 కి.గ్రా. నత్రజని పరిసమానమైన మోతాదుగా భావించి వాడవలెను. (అంటే 100 కి.గ్రాలు ఎమొనియం సల్ఫేటుకు సమానం) కాని, భూమి తగినంతగా సారము కలిగినదై యుండి, పంట మార్పిడి పద్ధతులనవలంబించి హెక్టారుకు 6 టన్నులకు పైంట వేసినదై యున్న భూములకే ఈ సిఫారసు వర్తిస్తుందని గుర్తుంచుకోండి! పైనుదహరించిన సమాన మోతాదుగల నత్రజనిని ఈ క్రింది సూచించిన ప్రకారము హెచ్చించుటగాని, తగ్గించుట గాని చేయవచ్చును.

ఈ దిగువ పేర్కొన్న పరిస్థితులలో పైన చెప్పిన నత్రజని మోతాదును 5 నుంచి 10 కి.గ్రాల వరకు తగ్గించవచ్చును.

- లోతులేని, తేలికైన నల్ల రేవడి భూములకు.
- నదీ తీరములలో పలె హెచ్చుగా బురద పేరుకుపోయిన నేలలకు.
- హెచ్చు సారము కలిగి, కళితము పొగాకు పాలు సరిగా క్యూర్‌కాక, దెబ్బ తిన్న నేలలోను.
- సకాలములో వర్షములు లేనప్పుడు.
- క్రితము పంట కూడ పొగాకే అయినప్పుడు.
- మోతాదు మించి పశువుల ఎరువు వేసినప్పుడు (హెక్టారుకు 6 టన్నులు మించి).
- వేసవిలో ట్రాక్టరుతో దున్నినప్పుడూ—బెల్లు విరిచినప్పుడు.

దిగువనుదహరించిన పరిస్థితులలో నత్రజని మోతాదును 5 నుంచి 10 కి.గ్రాల వరకు పెంచవచ్చును.

- ఉభయ గోదావరి జిల్లాలలో పలె లోతైన, గట్టి నల్ల రేవడి భూములకు.
- పెంట వేయనప్పుడు, వర్షములు సమృద్ధిగా కురిసినప్పుడు.
- క్రితము పంట పొగాకు గాని (హైబ్రిడ్ పొగాకు కాకుండా) మెట్ట వరి పంటగాని అయినప్పుడు.
- లేత ఆకు పచ్చ రంగు తోట వచ్చే పొగాకు రకములు వాడినప్పుడు.

నత్రజని ఏ విధంగా వేయాలి?

మీ భూమికి వేయవలసిన నత్రజని పరిమాణమును నిర్ణయించిన తరువాత, దానినంతటిని ఒకే మొతాదుగా, నాట్లకు ముందుగా లోతైన నాగటి చాళ్ళలో వేయవలెను. పై పద్ధతివలన నత్రజని మోతాదుల హెచ్చు తగ్గుల వలన కలుగు ప్రమాదము ఎరువు, చెదజల్లు పద్ధతి కంటె చాలా తక్కువగా నుండును. నాట్లకు ముందు ఎరువులు చెదజల్లుటవలన, అది వృథాయగుటయేగాక, మొక్కలు నత్రజనిని అలస్యముగా తీసుకొనును. దీనివలన పంటకు నత్రమముగా క్యూరు చేయుట కష్టమగును.

నాట్లతరువాత ఎక్కువ వర్షము పడినప్పటి లాంటి అత్యవసర పరిస్థితులలో తప్ప, నిర్ణయించిన మోతాదు కంటె హెచ్చు నత్రజనిని వేయరాదని గుర్తుంచుకోండి! అట్లు వేయవలసి వచ్చిన పరిస్థితులలో నిపుణుల సలహాను పొందవలెను.

ముఖ్య గమనిక: పరిమైన మోతాదులో వాడిన నత్రజనే, అధిక ఉత్పత్తిని, నాణ్యత కలిగిన ఆకును దిగుబడి చేస్తుంది.

రైతులు హెచ్చుగా ఉపయోగించే లేత ఆకు పచ్చ రంగు తోట వచ్చే రకములకు సరియైన మోతాదులలో నత్రజని లభించనిచో పాలిపోయిన తోట తయారౌతుంది. ఆకులు లొందరగా, పూర్తిగా పక్వమునకు రాకుండా, నలిపోయి, కోతకు వస్తాయి. ఫలితంగా పూర్తిగా పక్వమునకురాని చదునగా, నాణ్యత లోపించిన ఆకు ఉత్పత్తి అవుతుంది.

నత్రజని హెచ్చ తోటకు కీలకమైన పోషక పదార్థము. హెచ్చు దిగుబడికి, నాణ్యతకు, తగినంత మోతాదులో భాస్వరము, పొటాష్‌లతో కలిపి వెయ్యాలి.

ఇతర వివరములకు ఐ.యల్.బి.డి. విస్తరణ శాఖనుగాని, రాష్ట్ర ద్రాక్షా వ్యవసాయ శాఖను గాని సంప్రదించండి.

పొగాకు పండించే రైతుల శుభసాయం కోసం

పి.ఎల్.టి.డి

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

వారిచే ప్రచురింపబడినది.

ఐ.ఎల్.టి.డి. పొగాకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించండి.

రాశిచక్రం

21-9-75 మొదలు 27-9-75 వరకు

గ్రహస్థితి: వృషభంలో కుజ, కేతువులు; కర్కాటకంలో శని; సింహంలో శుక్రుడు; కన్యలో సూర్యుడు; బుధుడు 22వ తేదీ తెల్లవారుఝామున 4 గంటల వరకు కన్యలో; తరువాత తులలో; వృశ్చికంలో రాహువు; మీనంలో గురువు; చంద్రుడు మీన, మేష, వృషభాలలో—

వేదుళనగ పన్నునూనె ధరలు మధ్య మధ్య కొద్ది తేడాతో, మంచి ధోరణిలో నడుస్తవి.

మేషం : (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారం వివాదాలు, విరోధాలు పెరిగే అవకాశం ఉంది. మీరు ఎంత జాగ్రత్తగా మాట్లాడుతున్న ఆ మాటలు దాటున ఉన్న భావం అంతో యింతో బయటపడుతూ ఉంటుంది. అది చిక్కులు కలిగిస్తూ ఉంటుంది. మంచికాలం కోసం ఎదురు చూస్తూ ఉండండి. ఈ వారం డబ్బును గురించిన యిబ్బంది ఉండదు. 26, 27 తేదీలలో ధనదాయం; మంచి వారి సహాయం.

వృషభం : (కృత్తిక 2, 3, 4పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు.)

భారమయిన బాధ్యతలు పైన వేసుకొంటారు. వాటిని నెరవేర్చడానికి యిబ్బంది పడరు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు వస్తవి. అందువల్ల మీరు లాభం పొందుతారు. స్వజనంలో మీమీద అభిమానం పెరుగుతుంది. కుటుంబంలో సంతోష కార్యాలు చాలా అట్టహాసంగా జరుగుతవి. 21, 22, 23 తేదీలలో సోదరుల వల్ల సంతోషం, సహాయం, వస్తువులు కొంటారు.

మిథునం : (మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు, 1,2,3 పా.)

విజయప్రదమైన వారం. కుటుంబంలో చాల ప్రశాంతంగా ఉంటుంది. వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. విరోధులు చిక్కులు కలిగించడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. అయితే, మీకు అపకారం జరగదు. వృత్తి, వ్యాపారాలు చాల తృప్తికరంగా జరుగుతవి. ఆశ పెట్టుకొన్న మిత్రులు సహాయం చేస్తారు. 22, 23 తేదీలలో పుణ్యకార్యాలు; ధనయోగం.

కర్కాటకం : (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

బంధుమిత్రులతో సంతోషంగా కాలం గడుపుతారు. బంధుమిత్రులు రావడంతో కుటుంబంలోని శుభకార్యాల సమస్యలు తీర్మానమవుతవి. ఉద్యోగం సంపాదిస్తారు. వస్తు, వాహనాలు సంపాదిస్తారు. వృత్తిలో ఎక్కువగా లాభం వస్తుంది. ఈ సంబంధంలో అనవసర బాధ్యతలు వస్తవి. పుణ్యకార్యాలు; ధనాదాయం; ప్రయాణాలు.

సింహం: (మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం డబ్బుకు కొంత యిబ్బందిగా వుంటుంది. అయినా లోటుపడకుండా పనులు నిర్వహించుకుపోతారు. మీతో కలసి వుండవలసిన మనుష్యులు మిమ్ములను చికాకుపెడుతూ వుంటారు. మీరు ఓర్పు కనపరచాలి. ఈ వారం మీరు ఆస్తి కొంటారు. దెబ్బలు తగలకుండా జాగ్రత్తగా వుండండి. 25, 26 తేదీలలో బంధువులతో తగాదాలు, మోజు వస్తువుల మీద దుబారా ఖర్చులు.

కన్య : (ఉత్తర 2, 3, 4 పా: హస్త చిత్త 1, 2 పా:)

మీరు వదలుకొన్నా కొన్ని దండగ ఖర్చులు పైన పడుతవి. అధికారులవంటి వారు మిమ్ములను యిబ్బందిపెడతారు. ఆరోగ్యం బాగుండదు. బిడ్డల ఆరోగ్యం పాల జాగ్రత్తగా కాపాడాలి. ఎవరితోను వివాదాలకు దిగవద్దు. మనస్సును బాగా నిగ్రహించుకోవాలి. 24, 25 తేదీలలో విషప్రాణులవల్ల బాధలు, కార్యహాని, చికాకు వార్తలు.

తుల : (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

విజయదాయకమయిన వారం. ఇంతకు ముందు వచ్చిన చిక్కులు తొలగుతవి. డబ్బు, ఆస్తి మొదలయినవి చేతికి వస్తవి. ఎదురుచూస్తూ వున్న ఆత్మీయులు మీ దగ్గరకు వస్తారు. ఉద్యోగం సంపాదించగలుగుతారు. ఇతరుల వద్దనుంచి తీసుకొన్న అప్పులు మొదలయినవి సర్దుబాటుచేస్తారు. అష్టమంలోని కుజునిలో చంద్రుడు చేరిన రోజులు మంచి రోజులు. అవి 26, 27 తేదీలు. 22, 23 తేదీలలో క్షణంలో పెద్ద ఖర్చులు; భోజన అసౌకర్యం.

వృశ్చికం : (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ,)

తెలివితక్కువతనంతో నమ్మరానివారిని నమ్మి బాధలు తెచ్చుకొంటారు. ఈవారం మీదగ్గర డబ్బులోటులేకుండా వుంటుంది. వ్యాపారాలు కొద్దిగా మందంగా నడుస్తవి. అయినా నిరుత్సాహం వద్దు. కోర్టుకచేరీలలో మీ వ్యవహారాలు అనుకూలమయ్యే సూచనలు కనపడుతవి. 23, 24 తేదీలలో పెద్దవారితో తగాదాలు. భోజన సమస్యలు.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢ పా.)

గౌరవం కోసం, గొప్పవనం కోసం ఉబలాటపడి బాధ్యతగా తీసుకొన్న పనులను పాడుచెయ్యవద్దు. స్వజనం మీకు లోటుపడదు. మీకు సహాయం చేసేవారు తకరారులు పెడుతూ ఉంటారు. ఆస్తి, వస్తువులు కొనే సందర్భాలలో డబ్బు యిబ్బందులు తీవ్రంగా ఉంటవి. వృత్తి బాగా సాగుతుంది. 24, 25 తేదీలలో తగాదాలు, ఎత్తులకు పై యెత్తులు వెయ్యడం.

మకరం : (ఉత్తరాషాఢ 2, 3, 4పా శ్రవణం 1, 2 పా.)

సంతోషదాయకమయిన వారం. మీరు మనసారా నిర్వహించదలచిన పనులను లోటు లేకుండా నిర్వహిస్తారు. వివాదాలు మొదలయిన సందర్భాలలో మీరు చాలా న్యాయంగా ప్రవర్తిస్తారు. కుమారులు, కుమార్తెల విద్య, శుభకార్యాలకై మీరు పడుతున్న శ్రమకు మంచి ఫలితం కనపడుతుంది. 21, 22 తేదీలలో ప్రయాణాలు; ధనవ్యయం; సర్కారులో వివాదాలు.

కుంభం : (ధనిష్ఠ 3, 4పా, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా.)

ఈ వారం ఎక్కువ తృప్తికరంగా వుంటుంది. దీక్షతో కార్యకలాపాలు సాగిస్తారు. వివాదాలు, వ్యవహారాలు తీర్మానమవుతవి. ఆస్తి, డబ్బు వస్తుంది. అప్పులిస్తే నష్టపడతారు. బంధువులతో తగాదాలు వస్తవి. సంఘంలో గౌరవం సంపాదిస్తారు. సర్కారులో పేచీలు రాకుండా చూచుకొనండి. 25, 26 తేదీలలో వాహనాలు, నగలు సంపాదిస్తారు. మంచివారితో మైత్రి, మంచి ప్రసంగాలు.

మీనం : (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి,)

ఈ వారం బాగుంటుంది. కుటుంబంలో మీకు చికాకులు కలిగిస్తున్నవారి సంబంధం వదలిపోతుంది. మీరు మీ ఆరోగ్యంలో చిక్కులు కలగకుండా చూచుకొనండి. వృత్తి, ఉద్యోగాలు చాలా జోరుగా సాగుతవి. పెద్ద ఆస్తిపై అధికారం సంపాదిస్తారు. వివాహాది శుభకార్యాల ప్రయత్నాలు కలసివస్తవి. 26, 27 తేదీలలో విలువయిన నగలు మొదలయినవి కొంటారు

—పాయారి సుబ్బరాయశాస్త్రి



సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

వర్గీకృత ప్రకటన

ప్రకటన

జాగర్లమూడి రుద్రస్వామి చౌదరి
కళాశాల
గుంటూరు — 522004

ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పేరు, అడ్రసు, పుట్టిన తేదీ, విద్యార్హతలు. మార్కులు, యూనివర్శిటీ అనుబంధము మొదలగు వివరములతో ది. 4-10-75 (శనివారము) లోపుగా సెక్రెటరీ అండ్ కరస్పాండెంటు జె. కె. సి. కాలేజి, గుంటూరు -522004 వారికి దరఖాస్తులు ఎంపవలయును. నకళ్ళు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారికి సర్టిఫికెట్ అఫ్ పోస్టింగ్‌లో పంపవలయును. సర్వీసులోనున్న వారు విధిగా ప్రస్తుతము చేసేజిమెంటు ద్వారా అపికేషనులు పంపవలయును. తగిన విద్యార్హతలు గలవారు తమ సర్టిఫికెట్లతో సహా తమ స్వంత ఖర్చులతో ది. 12-10-75 (ఆదివారము) ఉదయము 10-00 గం॥లకు జె. కె. సి. కళాశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరుకావలయును.

1. లెక్చరర్/జూనియర్ లెక్చరర్: ఎకనామిక్స్.
   జూనియర్ లెక్చరర్/డిమాన్‌స్ట్రేటరు : బోటనీ.
2. విద్యార్హతలు : I లేక II ప. తరగతి పోస్టు గ్రాడ్యుయేటు. కనీసము 50% మార్కులు
3. వేతనము: యు. జి. సి/ప్రభుత్వము వారు నిర్ణయించు రేట్లు.

గుంటూరు
ది. 17-9-75 } సెక్రటరీ అండ్ కరస్పాండెంటు

ఇదీ సంగతి-10



రామాయణం

[బాల అయోధ్యా కాండలు. రచన : ఉషశ్రీ పురాణపండ. భారత ప్రచురణలు - విజయవాడ-2. వెల : అయిదు రూపాయలు].

శ్రీ సమవేతమైన అయోధ్యా నగరంలో దశరథనందనులు సర్వశాస్త్ర ధనుర్వేద విదులవుతున్నారు. అరోజులలో యజ్ఞ విధ్వంసనానికి ఉపక్రమించే రాక్షస సంహారార్థం విశ్వామిత్రుడు అయోధ్యకు చేరాడు..." శ్రీరామ కథ ఇలా ప్రారంభమయింది ఉషశ్రీ రామాయణంలో. ఇది వచన కావ్యం.

ఈ వచన కావ్యంలో రామజననం ఉపహారంకొరాలు చాలా సొంపుగా సాగిపోతాయి. ఉదాహరణకు—

"ధనుష్పాణులు, ఖడ్గాలంకృత దేహులు, తేజసౌందర్యధనులు, రామ లక్ష్మణులు వెనుక వస్తూంటే అశ్వనీదేవతల ముందు సాగుతున్న ప్రజాపతిలా వున్నాడు విశ్వామిత్రుడు"

"పూయరాలిన కర్ణికారవృక్షంవలె, ఉన్నదిన సుమిత్ర-దశరథుని మరణానంతరం"

చిత్రకూటంలో రామలక్ష్మణులను భరతశత్రుఘ్నులు కలుసుకున్నప్పుడు— "ఓహో! సూర్యచంద్రులను శుక్రబృహస్పతులు కలుసుకున్నారు" అనుకున్నాడు గుహుడు, సుమంత్రుడు.

శిష్ట వ్యవహారిక భాషలో, సుంభ శైలిలో రచన సాగింది.

"విశ్వామిత్రుడు రామలక్ష్మణ సహితుడై గౌతముని ఆశ్రమంలో అడుగుపెట్టాడు. నీటిలో ప్రతిఫలించే సూర్యబింబంవలె వున్న అహల్య వారి కంటబడింది. రాముని దృష్టి పడింది. అంతే! అహల్య పూర్వరూపంలో లేచి నిలబడింది"...ఇది అహల్యా శాప విమోచనం. శ్రీరాముని పాదం రాయిని తాకలేదా?

మానవ ధర్మాన్ని, రాజనీతిని ఈ రచనలో విశదీకరించాడు. వాల్మీకి శ్లోకాలను ఉపహరిస్తూ రామాయణ కథను అందరికి తెలిసేటట్టు వ్రాసిన ఉషశ్రీ చిరాయుష్మంతుడు.

సర్వులకు ఆదరణీయమైనది కావ్యం !

—ఏం. శి. రా



మిమ్ములను
చల్లగా, హాయిగా
వుంచే బీరు మీ దాహాన్ని తీర్చి
రోజంతా ఉల్లాసంగా వుంచుతుంది.

గోల్డెన్ ఈగల్
లేగర్ బీర్

పూర్తిగా శుద్ధమయిన, రుచికరమైన బీరు. దీనిని దిగుమతి చేసిన హప్పులనుంచీ నైపుణ్యంగా తయారుచేసారు. దీనిని తీసుకుంటే అదనపు అనుభూతీ, ఇంపైన సంతృప్తి లభిస్తాయి. రోజులో ఏ వేళైనా సరే దీనిని సేవించండి. హాయిగా వుండండి. గోల్డెన్ ఈగిల్ బీర్ దేశంలో అత్యధికంగా అమ్ముడయే కారణాన్ని మెచ్చుకుంటారు.

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్,
స్థాపితం 1855

MMBENPONS

పాపులర్ ఫూ మార్టు
ది. 16-8-75 నుండి ది. 30-11-75 వరకు
మా బ్రాంచిలలో జత కాని దంత లాదరి బహుమతి కూపను పొందండి
మొదటి బహుమతి రు. 10,000
2వ ** 2మువేగా మోటారు సైకిళ్ళు
ముక్కిం బనామతులు 138

శుభవార్త !

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడుదురు. మధుమేహము, రక్తపుపోటు, కుష్టు, బొల్లి క్యాన్సరు; సంతానము లేని వారుకూడా శ్రీ యోగిగారి రాయకల్ప చికిత్సవల్ల సంపూర్ణ ఫలము బడయగలరు. ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును. విపరమములుకోరువారు పోస్టు ఖర్చులకురు. 2-00లు M. O. పంపవలయును.

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు
విశాఖపట్టణము

స్క్రీన్ ప్లే ఎడిటర్ జగదీష్‌బాబు
అక్టోబరు: 1975
రూ 2/-

ఈ సంచికలో

* శృంగార నాయకుడు అక్కినేని
* పాఠకుల ప్రశ్నలకు హీరో కృష్ణ సమాధానాలు!
* శోభనబాబుతో ఒక ఆదివారం రోజు! చెప్పాలని వుంది! — జయప్రద
* కలర్ చిత్రాల కలరా — సి. వి. రమణ
* దర్శకుడు లక్ష్మీదీపక్ యింటర్వ్యూ!
* నాయకుడా? ప్రతినాయకుడా? గరిబాబు
* చిత్ర సీమలో చీకటి తెరలు — ఓ సినీతారా చెప్పిన నగ్న సత్యాలు!

ఇంకా.....

సెట్స్‌మీద సందడి, కబుర్లు, ఆసక్తికరమైన విశేషాలతో, అందమైన ఆరు రంగుల ఆఫ్‌సెట్ ముద్రణతో సెప్టెంబరు 30 కే మీ ముందుంటుంది!

ముఖచిత్రం: అక్కినేని నాగేశ్వరరావు

వర్ణచిత్రాలు: శోభనబాబు, మంజుల, కృష్ణ, జరీనా, జయంతి, జయచిత్ర

మీ ఏజంటు వద్ద నేడే మీ కాపీ రిజర్వు చేసుకోగలరు!!!

— మేనేజరు, స్క్రీన్ ప్లే
48/42A, నార్త్ ఉస్మాన్ రోడ్, మద్రాస్-17

మానవజీవితంలో "బుద్ధి"

(5వ పేజీ తరువాయి)

అనేది ఎలా లభించేదీ చెప్పడం సాధ్యం కాదని నా అనుమానం. అనేకమంది రచయితలు, కవులు, కళాకారులు తమ కృషికి ఏదో "ఇన్‌స్పిరేషన్" ఎక్కడి నుంచో లభించినట్టు ఒప్పుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ రచనల సందర్భంలో ఇలా చెబుతారు. నిజానికి వాళ్ళు అహంభావ అనకపోతే వారికి మరింత కీర్తివస్తుంది. అలాంటప్పుడు, వాళ్ళు తమగొప్పతనాన్ని కనిపెట్టుకొని తగ్గించుకొవలసిన అవసరం కనబడదు. (మన పూర్వకవులు తమకు కలలో దేవుడు కనబడి ఫలాని రచన చేయమన్నాడని చెప్పడంలో ఆ రచనకు పవిత్రత సంపాదించే దురుద్దేశం వుండవచ్చు)

శాస్త్రపరిశోధనలో యాదృచ్ఛికంగా జరిగినవి అనేకం వున్నాయి. యాదృచ్ఛికంగా గొప్పశాస్త్రాంశం బయటపడదని వాదించడం మూర్ఖత్వమవుతుంది. కాని, అలాంటివి కొన్ని "బుద్ధి" (కొలత) పూర్వకంగా జరగలేదని వాదించడంకూడా పిడివాదమేకావచ్చు. ఎందుచేతనంటే, భౌతిక పరిణామంలోకూడా ప్రాణులకు లభించే కొన్ని రక్షణ-కవచాలు, పరిసరాలకు అనుగుణంగా శరీరాలు, రంగులు ఏర్పడడం లాటివి — "నాచురల్ సెలెక్షన్" ద్వారా వ్యాప్తిచెందినా, అలాంటి ఏర్పాటు మొదలు ఆరంభంకావడం "బుద్ధి"కి చెందిన ప్రక్రియగా కనబడుతుంది. శరీర ధర్మాల వెనక అంతులేని అతర్యాలపుట్ట పుండడం అందరికి తెలిసినదే.

మనసుకు సంబంధించిన ప్రయోగాలు కేవలం మెదడుకు సంబంధించిన ప్రయోగాలలాగా వుంటున్నాయి. ఉదాహరణకు, జెలిపతి గురించి ప్రయోగాలుచేస్తూ రష్యన్ శాస్త్రవేత్తలు భావతరంగాలను ఊహించుకుని వాటిని నిరోధించడానికి ప్రయత్నించి విఫలులయారు! జెలిపతి (ఆలోచనలు ఒకరిపుంచి ఒకరికి అందడం) "బుద్ధి" "కొలత" లో జరిగే ప్రక్రియ అనుకుంటే ఈ ప్రయోగం తప్పు.

"సైకిల్" ప్రయోగాలు విఫలంకావడానికికూడా ఇలాంటి కారణమే వుండి ఉంటుంది.

ఆదర్శవాదం

సృష్టిలో బుద్ధి అనేది సృష్టికి దాపురంగా ఉన్నదన్న భావాన్ని మన సనాతనులు ఒప్పుకుని దాన్ని భగవంతుడు చేశారు—కొలాన్ని చేసినదే. సృష్టిలో "చేత" వున్నది. చేత అన్నది బుద్ధి ద్వారాగాని కాదు. జడపదార్థం ఏమీ చెయ్యదు. అందుచేత బుద్ధిరూపుడైన ఈశ్వరుడు సృష్టి చేశాడు. ఇదీ వాళ్ళ ధోరణి. కాని, ఈనాటి భౌతికవాదం జడపదార్థం అనేదాన్నే అంగీకరించదు. పదార్థంలో అనంతమైన శక్తి, చైతన్యం ఉన్నాయి. ఈ చైతన్యం "బుద్ధి"లోనే జరుగుతున్న దనుకోవడానికి అభ్యంతరం పుండ నవసరం లేదు. పదార్థం ఏ నియమాలను లోబడి చైతన్యం ప్రదర్శిస్తున్నదో మనిషి తెలుసుకోగలడు, వాటిని ప్రయోజనకరంగా ఉపయోగించుకోగలడు. మనిషి బుద్ధి అన్ని జడపదార్థాలను సార్థకంచేస్తున్నది. దెనకటికి అమరికాలో కాదూ, ఎవరో నీళ్ళ కోసం దాని తవ్వి, నూనె పడేసరికి లబోమని ఏడిచాట్ట! అప్పటికి వాడి సామాజిక బుద్ధి నూనె విలువ గ్రహించలేదు.

అది అలా వుంచి, అతి సూక్ష్మమైన కాస్మిక్ పదార్థం నుంచి సమస్త భౌతిక పదార్థాలు తయారవుతున్నాయి. సూర్యుడి లాటి గోళాలు, గ్రహ, ఉపగ్రహాలలాంటి గోళాలు తయారవుతున్నాయి. వీటిని మనం 'స్థల' పరిజ్ఞానంతో అవగాహన చేసుకోగలం గనక ఇందులో "బుద్ధి" పాత్ర వున్నట్టు భావించడం లేదు. కాని గర్భంలోకి ప్రవేశించిన ఒక మిత్రమ కణం అనేక కోట్ల సంవత్సరాల పరిణామాన్ని కొద్ది మాసాలలో సాధించిరే అందులో 'బుద్ధి'పాత్ర లేదనడం సాధ్యం కాదు. ఇంకా 'బుద్ధి"గురించి తెలుసుకో దగినది కొద్దిగా వుండడంసహజం. తెలుసుకోవాలిసినదే చాలావున్నది.

నాకు ఇంకొక్క విషయం కూడా తడుతుంది. మనం బుద్ధికి సంబంధించిన అనేక విషయాలను అభౌతికంగా ఎరిగివున్నాం. ఇది పొరపాటు అనుకుంటున్నాను. అదిమ మానవులు భావాలను—తమ నమ్మకాలను, భ్రమలను—భౌతికమైనవిగానే భావించారు. వాళ్ళ దృక్పథం కొంతవరకు సమర్థనీయమేమో.

వాళ్ళ మూఢ విశ్వాసాలు, నికృష్ట జీవితం మనకు ఆరాధనీయమని కాదు. స్థలానికి, కాలానికి సంబంధించినవారి పరిజ్ఞానం చాలా అల్పమైనది. బుద్ధి సంబంధించిన విషయాలను అప్రాముఖ్యంగా పరిగణించడంద్వారానే మానవుడు ఇంతగా పరిణామం సాధించగలిగాడు. ఆ మనస్తత్వమే మనని ఇంకా నెన్నాళ్ళుతున్నది.

సామాజిక పరిణామంకోసం మనం భావాలు, సోదరభావాలు, సమధర్మము, న్యాయమూ మొదలైనవి అనేకం ఏర్పడాయి. అవి కొన్ని విధానంగా సామాజిక పరిణామానికి దోహదం చేసింది. అలాంటి భావాలవల్ల మనం నేర్చుకున్న అంశ్యభావంకూడా అని నమ్మలేకుండా వున్నాం. స్థలానికి, కాలానికి కట్టుబడని ఎ అనుభవాన్నీ మనం అర్థంచేసుకోలేని దశకు చేరుకున్నాం. బహుశా తిరిగి మానవుడు సర్వత్రా సమసమాజాన్ని స్థాపించేవరకు "బుద్ధి" గురించి నిజమైన పరిశోధనలు ప్రారంభంకావేమో!

(ఇంకావుంది)



Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd.. Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.